రిపోర్టర్లు కావలెను
కడప జిల్లా నందు ప్రింటింగ్ రంగంలోకి మరో ఆణిముత్యంగా నిలబడబోతున్న మన శ్రీచక్ర దినపత్రికకు.. నియోజకవర్గం (డివిజనల్ ఇంచార్జ్) మైదుకూరు,రాజంపేట, రైల్వే కోడూరు, బద్వేలు, కమలాపురం, జమ్మలమడుగు, రాయచోటి మరియు పులివెందులకు రిపోర్టర్లు కావలెను.
కడప జిల్లా బ్యూరో
9866445574

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 247 | కర్నూలు | సోమవారం, 22 జనవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5.00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

రిపోర్టర్లు కావలెను
నెల్లూరు జిల్లా నందు ప్రింటింగ్ రంగంలోకి మరో ఆణిముత్యంగా నిలబడబోతున్న మన శ్రీచక్ర దినపత్రికకు నియోజకవర్గం (డివిజనల్ ఇంచార్జ్) కందుకూరు,ఉదయగిరి, కావలి, కొవ్వూరు, నెల్లూరు మరియు నెల్లూరు రూరల్ రిపోర్టర్లు కావలెను.
నెల్లూరు జిల్లా బ్యూరో : 9000847121
స్టాఫ్ రిపోర్టర్ : 77802 03352

## ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు అందుకున్న షర్మిల

- చంద్రబాబు, జగన్ లపై ఫైర్



ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల నేడు బాధ్యతలు అందుకున్నారు. ఈ సందర్భంగా విజయవాడ ఆంధ్రరత్న భవన్ లో ఆమె ప్రసంగిస్తూ... ఏపీలో కాంగ్రెస్ కు పునర్ వైభవం తీసుకువస్తానని తన సంకల్పాన్ని ప్రకటించారు. తన తండ్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండుసార్లు ఇదే పీసీసీ పదవిని చేపట్టారని, రెండుసార్లు ఆయన ముఖ్యమంత్రిగా గెలిచారని వెల్లడించారు. ఇప్పుడదే పదవిని రాజశేఖర్ రెడ్డి బిడ్డగా తాను చేపడుతున్నానని తెలిపారు. నన్ను నమ్మి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తదితరులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అంటూ షర్మిల పేర్కొన్నారు. తాను ఈ పదవి చేపట్టాలని ఏపీ కాంగ్రెస్ నేతలు, కాంగ్రెస్ అభిమానులు కోరుకున్నారని, వారికి శిరసు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు.

## షర్మిల ఆరోపణలపై స్పందించిన సజ్జల

భూతద్దంలో చూసినా ఏపీ అభివృద్ధి కనిపించడం లేదని పీసీసీ బాధ్యతలు స్వీకరించిన సమయంలో వైఎస్ షర్మిల చేసిన ఆరోపణలపై ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి స్పందించారు. కాంగ్రెస్‌లో చేరగానే షర్మిల భాష, యాస మారిందని సజ్జల విమర్శించారు. షర్మిల మాట్లాడిన భాష, చేసిన హడావుడి చూశాక జాలి కలుగుతోందని ఆయన అన్నారు. వైఎస్ఆర్ ఆశయాలకు కట్టుబడి జగన్ పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. రాజశేఖర్ రెడ్డి వారసుడిగా జగన్‌ను ప్రజలు అక్కున చేర్చుకున్నారని పేర్కొన్నారు. వైఎస్ మరణానంతరం ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ ఎంత వేధించిందో అందరికీ తెలుసని అన్నారు. జగన్‌ను జైలుకు పంపించింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తుచేశారు.



## జగమంతా రామమయం

- ప్రపంచవ్యాప్తంగా ఘనంగా వేడుకలు..
- అమెరికాలో పండుగ వాతావరణం
- వివిధ నగరాల్లో కారు ర్యాలీలు, టెస్లా లైట్ షో
- 50కిపైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారాలు



అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం కోసం ప్రపంచం యావత్తు ఆసక్తిగా ఎదురుచూస్తున్నది. బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠను వీక్షించేందుకు 50కిపైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారాలకు ఏర్పాట్లు చేశారు. రథయాత్రలు, కారు, ఆటో ర్యాలీలు, హిందూ ఆలయాల్లో దీపాల వేడుక వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవ వేడుక ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు న్యూయార్క్‌లోని టైమ్స్ స్కేర్ సహా అమెరికాలోని 300 ప్రముఖ ప్రదేశాల్లో ఏర్పాట్లు జరిగాయి. వివిధ నగరాల్లో ఆటో ర్యాలీలు నిర్వహిస్తున్నారు. 10 రాష్ట్రాల్లో 40కిపైగా బిల్‌బోర్డులను విశ్వహిందూ పరిషత్ విభాగం ఏర్పాటు చేసింది. ఇక దేవాలయాల్లో గత వారం రోజులుగా పండుగ వాతావరణం నెలకొన్నది. కాషాయ జెండాలు చేతబూని, కాలిఫోర్నియాలో 1100 మంది కార్ల ర్యాలీని చేపట్టారు. న్యూజెర్సీలో 350 కార్లతో పరేడ్ నిర్వహిస్తున్నారు. వాషింగ్టన్ డీసీలో జరగనున్న మ్యూజికల్ షోలో 100కుపైగా టెస్లా కార్లు పాల్గొంటున్నాయి. 21 నగరాల్లో టెస్లా కారు ర్యాలీలు జరగనున్నాయి. మారిషస్ జనాభాలో 48 శాతం హిందువులే. నేడు ఆ దేశంలోని ప్రభుత్వం, హిందూ ప్రభుత్వ అధికారులకు రెండు గంటల స్పెషల్ బ్రేక్ (విరామం)ప్రకటించింది. 'బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన భారత్‌కు మాత్రమే కాదు, మారిషస్ ప్రజలకు కూడా అత్యంత ముఖ్యమైన కార్యక్రమం' అని ఆ దేశ హై కమిషనర్ డిల్లుమ్ అన్నారు. అక్కడి హిందూ దేవాలయాల్లో పెద్ద ఎత్తున దీపాలు వెలిగించేందుకు భక్తులు సిద్ధమయ్యారు. ఇక ఫ్రాన్స్‌లో భారతీయులు 'గ్రాండ్ రథయాత్ర'ను చేపట్టారు. పారిస్‌లోని డీ లాచాపెల్ వద్ద గణేశ్ ఆలయం నుంచి యాత్ర ప్రారంభమై, నగరంలోని ప్రముఖ ప్రదేశాల గుండా కొనసాగనున్నది. అయోధ్య వేడుకపై ఈఫిల్ టవర్ వద్ద ప్రత్యక్ష ప్రసారాలు చేపట్టారు. బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, మారిషస్.. మొదలైన దేశాల్లో 'విగ్రహ ప్రతిష్ట' కార్యక్రమాన్ని

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి





- పెట్టుబడులకు తెలంగాణ అనువైన రాష్ట్రం
- ప్రభుత్వం తరఫున అన్ని సహాయ సహకారాలు అందిస్తాం
- జెడ్డాలో పలు సంస్థల ప్రతినిధులతో ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు వరుస భేటీలు
- సౌదీ అరేబియా ప్రభుత్వ వర్గాలతోనూ మంత్రి శ్రీధర్ బాబు సమావేశం
- సానుకూలంగా స్పందించిన అనేక సంస్థలు

హైదరాబాద్, జనవరి 21 (శ్రీచక్ర) :

పెట్టుబడులు పెట్టడానికి తెలంగాణ అనువైన రాష్ట్రమని, కాబట్టి తెలంగాణలో పెట్టబడులు పెట్టడానికి ముందుకురావాలని పలు బహుళజాతి కంపెనీలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. పెట్టబడులు సాధనలో భాగంగా సౌదీ అరెబియాలో పర్యటిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ఆదివారం నాడు జెడ్డాలో పలు సంస్థల ప్రతినిధులతో రాత్రి వరకు వరుస సమావేశాల్లో పాల్గొన్నారు. సౌదీ యువరాజు ప్రత్యేక కార్యాలయపు జనరల్ డైరెక్టర్ మహమ్మద్ బిన్ అబ్దుల్లా అల్ రాయెస్ తో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యి తెలంగాణ విధానాలు, ఐటీ పరిశ్రమకు సహకారం అందించడం వంటి అంశాలపై వివరించారు. సౌదీ కంపెనీలు తెలంగాణలు పెట్టబడులు పెట్టేలా చొరువ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆరాంకో సంస్థ ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే అంశాలపై చర్చలు జరిపారు. ఆ సంస్థ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అన్ని రకాల మద్ధతిస్తామని హామీ ఇచ్చారు. అరాంకో కంపెనీ రసాయనాలు, ఇంధన రంగాలకు సంబంధించి అంతర్జాతీయంగా దిగ్గజ సంస్థగా పేరుపొందింది. అలాగే, ఆల్ షరీఫ్ గ్రూప్ హోల్డింగ్స్ సంస్థ సీఈవో ఆల్ షరీఫ్ నవాబ్ బిన్ ఫైజ్ బిన్ అబ్దుల్ హాకీమ్, ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఇంజనీర్ సులైమన్ కే తో సమావేశమయ్యి పెట్టుబడులపై మాట్లాడారు. ఈ సంస్థ విద్యుత్తు, హాస్పెటాలిటీ, రియల్ ఎస్టేట్, టెక్నాలజీ, ఆవిష్కరణ రంగంలో అగ్రగామిగా ఉంది. కాగా, ప్రముఖ ఇన్వెస్ట్ మెంట్ కంపెనీ సెడ్కో కేపిటల్స్ ప్రతినిధులతో, జెడ్డా ఛాంబర్స్ తో, ఆహార ఉత్పత్తుల దిగ్గజ సంస్థ అయిన సవోలా గ్రూప్ సీఈవో వలీద్ ఫతానాతో, సౌదీ బ్రదర్స్ కమర్షియల్ కంపెనీ సీఈవో, బోర్డ్ సభ్యులతో పెట్రోమిన్ కార్పోరేషన్ ప్రతినిధులతో, బట్టర్జి హోల్డింగ్ కంపెనీ చైర్మన్ మాజెన్ బెట్టర్జితో మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టబడులు పెట్టడానికి గానూ ఉన్న అనువైన పరిస్థితుల గురించి మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పరిశ్రమలు ఏర్పాటు చేసే సంస్థలకు కల్పించే రాయితీలు, ప్రోత్సాహకాల వంటి విషయాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణలో నిరంతర విద్యుత్తు సరఫరా, పుష్కలమైన నీటి లభ్యత, నాణ్యమైన మానవ వనరులు, మంచి మౌలిక సదుపాయాలు, మెరుగైన కనెక్టివిటీ ఉన్నాయని మంత్రి చెప్పారు. కాగా, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పలు సంస్థలు ఆసక్తి కనబర్చాయి. అనేక సంస్థలు సానుకూలంగా స్పందించాయి. మంత్రి శ్రీధర్ బాబు వెంట రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జయేశ్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ అండ్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి ఉన్నారు.

## జగన్ పాలనలో అంగన్వాడీ చెల్లెమ్మల బలి: నారా లోకేశ్

ఏపీలో అంగన్వాడీ కార్యకర్తలు, సహాయక సిబ్బంది 40 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని, వేతనాలు పెంచాలన్న డిమాండ్లతో అంగన్వాడీలు సమ్మె బాటపట్టారు. అంగన్వాడీలకు టీడీపీ మద్దతు పలుకుతోంది. ఈ క్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అంగన్వాడీలను ఉద్దేశించి ఓ ప్రకటన విడుదల చేశారు. జగన్ నియంతపాలనలో అంగన్వాడీ చెల్లెమ్మలు బలి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. "రాజులు, రాజ్యాలు అంతరించిపోయి ప్రజాస్వామ్యం అమల్లోకి వచ్చాక తొలిసారిగా సుమారు అయిదేళ్ల క్రితం ఏపీ ప్రజలు పొరపాటున జగన్మోహన్ రెడ్డి అనే నయా నియంతకు అధికారమిచ్చారు. ఆయన అనాలోచిత, పిచ్చి నిర్ణయాలతో అన్నివర్గాల ప్రజలను కష్టాలకు గురిచేస్తున్నాడు. ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటూ 40 రోజులుగా అంగన్వాడీలు ఆందోళనలు చేస్తుంటే కనీస స్పందన లేకపోగా, విధుల్లోకి చేరకపోతే ఉద్యోగాలు పీకేస్తామని తన పాలేరు సజ్జలతో బెదిరింపులకు దిగుతున్నాడు. ప్రభుత్వ అనాలోచిత, మొండివైఖరి కారణంగా ఇప్పటికే ఇద్దరు అంగన్వాడీ చెల్లెమ్మల ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. జగన్ అంగన్వాడీలపై ప్రయోగించిన ఎస్మా ఆయన పాలిట భస్మాసుర హస్తంగా మారబోతోంది. ఎంతటి నియంత అయినా ప్రజాభీష్టానికి తలొగ్గక తప్పదన్న చారిత్రక సత్యాన్ని గుర్తించలేని జగన్... మరో 3 నెలల్లోపే ఇంటికి వెళ్లడం ఖాయం. ఎన్ని ఇబ్బందులు పెట్టినా బెదిరిపోకుండా న్యాయమైన డిమాండ్ల సాధనకు 40 రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీలకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తోంది. టీడీపీ-జనసేన నేతృత్వంలో రాబోయే ప్రజాప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తుందని నేను మాట ఇస్తున్నాను" అంటూ లోకేశ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.



email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర


# ఓపెన్ స్కూల్ విద్యార్థులు పోటీపడి చదవాలి

● జిల్లా ఉపాధి కల్పనాధికారిణి దీప్తి




**కర్నూలు, జనవరి 21(శ్రీచక్ర) :**

ఓపెన్ స్కూలు విద్యార్థులు రెగ్యులర్ విద్యార్థులతో పోటీపడి చదవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారిణి శ్రీమతి దీప్తి పిలుపునిచ్చారు. చదువుకు సంబంధించి ఓపెన్, రెగ్యులర్ అనే తేడాలు ప్రభుత్వం వద్ద లేవని, ఎక్కడైనా సబ్జెక్టులు ఒక్కటేనని ఆమె చెప్పారు. ఆదివారం స్థానిక కొత్త బస్టాండు సమీపంలోని సీతారామ్ నర్సింగ్ కాలేజీలో మేఘన ఓపెన్ స్కూలు ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఓపెన్ స్కూలు విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ సర్టిఫికెట్లతో జిల్లా ఉపాధి కార్యాలయంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఎక్కడెక్కడ ఉద్యోగావకాశాలు ఉన్నాయో తెలుసుకోవడానికి తమ వెబ్ సైట్ ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ ఉండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరీక్షల పరిశీలనాధికారి చంద్రభూషన్ రావు మాట్లాడుతూ ఓపెన్ స్కూలు విద్యార్థులు నిరక్ష్యం వీడి, పోరాట పటిమ ప్రదర్శించాలని కోరారు. ఓపెన్ స్కూలు విద్యార్థులకు అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు విజయకుమార్, జీవనజ్యోతి, రహమాన్, బషీర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాటసాని



**కల్లూరు, జనవరి 21(శ్రీచక్ర) :**

పాణ్యం నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లోని దాదాపు 8 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వచ్చిన రూ 19,20,000/- ల చెక్కులను సంబంధిత అర్హులకు ఆదివారం తన నివాసంలో పాణ్యం ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అందజేశారు.

# నేడు శ్రీ సీతారామస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**పెద్దకడబూరు, జనవరి 21 (శ్రీచక్ర) :**

శోభాకృత నామ సంవత్సరం ఉత్తరాయణం ద్వాదశి సోమవారం శ్రీరామ జన్మస్థలం అయోధ్యలో శ్రీరామ నూతన దేవాలయం మరియు శ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని పెద్దకడబూరులోని శ్రీ సీతారామస్వామి దేవాలయంలో స్వామివారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, వస్త్రాభరణం, పూల అలంకరణ, ధూప దీప నైవేద్యం సమర్పిస్తారని ఆలయ ధర్మకర్త రామలింగారెడ్డి ఆదివారం తెలిపారు. అలాగే అయోధ్యలో స్వాములవారికి జరుగు పూజా కార్యక్రమం అంతయు భక్తులు లైవ్ లో చూడడానికి కళ్యాణ మంటపంలో ఏర్పాట్లు చేశామన్నారు. మధ్యాహ్నం దేవాలయానికి వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుండి 7 గంటల వరకు శ్రీరామ దేవాలయము నుండి ఆంజనేయస్వామి దేవాలయం వరకు స్వాములవారి చిత్రపటంతో శోభయాత్ర ఉంటుందని, పూజా కార్యక్రమంలో గ్రామంలోని భక్తులందరూ పాల్గొని శ్రీరామ అనుగ్రహం పొందాలని ఆయన కోరారు.

# 112 మందికి ఇళ్ళ పట్టాల పంపిణీ





● ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

**కల్లూరు, జనవరి 21(శ్రీచక్ర) :**

పాణ్యం నియోజకవర్గ పరిధిలోని, కల్లూరు మండలం కె.మార్కాపురం గ్రామంలో అర్హులైన 112 మందికి పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం పట్టాలను అందజేశారు.రానున్న రోజుల్లో గ్రామంలోని మరి కొందమంది అర్హులైన ప్రజలకు ఇళ్ల పట్టాలను అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కల్లూరు మండల తహశీల్దార్ రమేష్ బాబు, గ్రామ సర్పంచ్ ఘన మద్దిలేటి, ఎంపీపీ శారద,పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కల్లా వెంకట రమణారెడ్డి, కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి,కల్లూరు మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య,ఉలిందకొండ రమణారెడ్డి,ఇంకా పలువురు కల్లూరు మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22వ తేదీన బూత్ స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు తుది ఓటర్ల జాబితా ప్రచురణ జరగాలి

● ఓటర్ల జాబితా పరిశీలకులు డి.మురళీధర్ రెడ్డి



**కర్నూలు, జనవరి 21(శ్రీచక్ర):**

ఈనెల 22వ తేదీన బూత్ స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు తుది ఓటర్ల జాబితా ప్రచురణ జరగాలని ఓటర్ల జాబితా పరిశీలకులు (ఏపీఎంఎస్ఐడిసి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్) డి.మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటరు తుది జాబితా ప్రచురణపై ఈఆర్ఓ, ఏఈఆర్ఓలతో ఓటర్ల జాబితా పరిశీలకులు సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా పాపులేషన్ రేషియో, జెండర్ రేషియో తదితర అంశాల గురించి రోల్ అబ్జర్వర్ ఆరా తీశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించిన ఫిర్యాదులు పరిష్కరించారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ షెడ్యూల్ ప్రకారం ఓటర్ల తుది జాబితాను ఈనెల 22వ తేదీన ప్రచురించడం జరుగుతుందన్నారు..బూత్ స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రచురణ జరగాలని, అదే రోజు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి రెండు సెట్ల ఓటర్ల జాబితాను వారికి అందజేయాలని కలెక్టర్ కు సూచించారు..ఎన్నడూ లేని విధంగా ఓటర్ల జాబితా తయారీ లో ప్రొసీజర్ ఫాలో కావడం జరిగిందని, తదనుగుణంగా జాబితాను చాలా జాగ్రత్తగా రూపొందించడం జరిగిందన్నారు....తుది ఓటర్ల జాబితా ప్రచురించినప్పటికీ కూడా అర్హులై మిగిలి ఉన్న ఓటర్లకు తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించడం జరుగుతుందన్నారు..నాలుగు కంటే ఎక్కువ పోలింగ్ స్టేషన్లు ఉన్న అర్బన్, రూరల్ ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకుని రావాలని ఆయన ఈఆర్ఓ, ఏఈఆర్ఓలకు సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఈ నెల 22 వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణకు చర్యలు తీసుకుంటున్నామని పరిశీలకులకు వివరించారు .. అన్ని దరఖాస్తులను సరైన రీతిలో డిస్పోజ్ చేయడం జరిగిందని, డిస్పోజ్ చేసిన ప్రతి దరఖాస్తుకి డాక్యుమెంటేషన్ మైంటైన్ చేయడం జరిగిందని తెలిపారు.. రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన ఫిర్యాదులను పూర్తి స్థాయిలో పరిష్కరించడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాలో ఈపి రేషియో, జెండర్ రేషియో పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు.. జెండర్ రేషియో లో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారని కలెక్టర్ వివరించారు. తొలుత జిల్లా పర్యటనకు విచ్చేసిన రోల్ అబ్జర్వర్/ఏపిఎంఎస్ఐసిడిసి వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర్ రెడ్డి కి జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు, కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్ పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఈఆర్ఓలు, ఎఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఉలిగయ్య

**కౌతాళం, జనవరి 21 (శ్రీచక్ర) :**



కౌతాళం మండలం నందు పొదలకుంటా మరియు బాధినేహల్ గ్రామ నాయకులు మహదేవప్ప, పెద్ద వలీ సాబ్ అనారోగ్య కారణాల వలన గత కొద్ది రోజుల నుండి బాధపడుతున్న విషయం తెలుసుకున్న నాయకులు చూడి ఉలిగయ్య వారి స్వగ్రామానికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి, మెరుగైన వైద్యం తీసుకోవాలని, ఎల్లపుడూ అండగా ఉంటామని భరోసా ఇస్తూ ధైర్యం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అంబరేష్, రంగస్వామి, నరసింహులు, రంగ లక్కే గోవిందు, వెంకటేష్ మొదలగు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే నాయకుడిని గెలిపించండి

● వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన 6వ వార్డు యువకులు
కర్నూలు టీడీపీ ఇన్‌చార్జీ టి.జి భరత్



**కర్నూలు, జనవరి 21(శ్రీచక్ర) :**

కర్నూలును అభివృద్ధి చేసే నాయకుడిని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని మౌర్య ఇన్‌లో 6వ వార్డుకు చెందిన యువకుడు షాకీర్ బృందం.. ఫైరోజ్, రజాక్ ఆధ్వర్యంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ అభివృద్ధి కావాలంటే తనను గెలిపించాలని కోరారు. స్వార్థపు ఆలోచనలతో తాము రాజకీయాల్లో ఉండటం లేదన్నారు. తన తండ్రి లాగే ప్రజాసేవ చేసేందుకు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ఇతర పార్టీల నాయకులు ఐదేళ్లలో ఎంత సంపాదించాలనుకుంటే.. తాను మాత్రం ఎంత అభివృద్ధి చేయాలని ఆలోచిస్తానని భరత్ తెలిపారు. మంచి చేసేది ఎవరన్నది నాయకులు, ప్రజలు గుర్తించాలన్నారు. ఇక పార్టీలో చేరుతున్న వారు ఒక లీడర్ దగ్గరే ఉండాలన్నారు. పార్టీలు మారే నాయకులకు విలువ, గుర్తింపు ఉండదని ఆయన సూచించారు. తనను నమ్మి పార్టీలో చేరిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనను గెలిపిస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు జహంగీర్ బాషా, ఇబ్రహీం, మెహబూబ్, గౌస్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మార్క్స్ ఎంగేల్స్ కలలను సాకారం చేసిన లెనిన్

● ఘనంగా లెనిన్ శత వర్ధంతి నివాళి
● ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



**కడప సిటీ, జనవరి 21(శ్రీచక్ర) :**

ప్రపంచవ్యాప్తంగా లెనిన్ చేసిన సేవలను స్మరించుకుంటూ, కోట్లాదిమంది ప్రజలు లెనిన్ అడుగుజాడలలో పయనిస్తున్నారని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. లెనిన్ శత వర్ధంతి వేడుకలను కాగితాల పెంటలోని ఆర్ సి పి రాష్ట్ర కార్యాలయం నందు,కామ్రేడ్ ప్రసాద్ అధ్యక్షతన ఘనంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించి వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లెనిన్ ఓ ప్రాంతానికో, ఒక రాష్ట్రానికి, దేశానికి సంబంధించిన వ్యక్తి కాదని, ప్రపంచ ప్రజల హక్కుల కోసం పోరాడిన మహా నాయకుడని ఆయన అభి వర్ణించారు. కారల్ మార్క్స్, ఎంగేల్స్ కలలు కన్నా కమ్యూనిస్టు స్వప్నాన్ని, మొట్టమొదటిసారి ఆచరణలో రుజువు చేసి ప్రపంచంలోనే మేటిగా నిలబెట్టిన మార్క్సిస్టు మహోపాధ్యాయులని, భారతదేశ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గలమెత్తి మాట్లాడిన మహోన్నత వ్యక్తి లెనిన్ అని ఆయన అన్నారు.భగత్ సింగ్ విరోచిత పోరాటానికి లేనినే ఆదర్శమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీదేవి, చాంద్ బేగం, రవి, అజయ్, లోకేశ్వర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గంగన్న, కాసిం, పెంచలయ్య, చిన్నోడు, మునేంద్ర, ఆర్ సి పి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాలీబాల్ క్రీడ అభివృద్ధికి కెపిఎస్ సంపూర్ణ సహకారం





- కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం.శ్రీహర్ష

**కర్నూలు స్పోర్ట్స్, జనవరి 21 (శ్రీచక్ర) :**


ఇ.తాండ్రపాడు గ్రామంలో వాలీబాల్ క్రీడ అభివృద్ధికి కెపిఎస్ సంపూర్ణ సహకారం ఉంటుందని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపకులు ఎం.శ్రీహర్ష పేర్కొన్నారు. అయోధ్య రామ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఇ.తాండ్రపాడు లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలకు శ్రీహర్ష ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. వాలీబాల్ క్రీడకు పుట్టినిల్లు ఇ.తాండ్రపాడు గ్రామం పేరు ప్రఖ్యాతలు ఉందని అన్నారు. అయోధ్య రామ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఇ.తాండ్రపాడు లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. వాలీబాల్ క్రీడలో ఇ.తాండ్రపాడు గ్రామం నుండి క్రీడాకారులు దేశ స్థాయిలో ఎదగాలన్నారు. వాలీబాల్ క్రీడలో నిత్యం ఈ గ్రామానికి చెంది న క్రీడాకారులు సాధన చేస్తుంటారు వారు ఇలాగే సాధన చేస్తే అంతర్జాతీయ స్థాయిలో ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్ లో ఇటువంటి క్రీడా, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని శ్రీహర్ష తెలిపారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ ప్రతినిధులు శ్రీనివాసులు, మధు, మహేష్, ప్రేమ్, నరేష్, హనుమాన్ యూత్ సభ్యులు జమన్న, వాసు, షాలు, పరశురాం, సుదర్శన్, అశోక్, మినల్లాహ్ పాల్గొన్నారు.

## అసత్య ఆరోపణలతో ఉనికి చాటుకుంటున్న టీడీపీ నాయకులు

- ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 21(శ్రీచక్ర) :**

ఎమ్మెల్యే టికెట్ కోసం, చంద్రబాబు మెప్పు కోసం, వారి ఉనికి కాపాడుకునేందుకు స్థానిక టిడిపి నాయకులు తనపై అసత్యాలు మాట్లాడటం బాధాకరమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక రెడ్డి కళ్యాణ మండపం వద్ద ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే టికెట్ కోసం టిడిపి నాయకుల అసత్య వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. ఇరువురు వ్యక్తులు ఈ రకంగా దుష్ప్రచారం చేస్తున్నారని, అనుభవజ్ఞుడు, యువకుడు ఒకరినొకరు మించి పోయారని విమర్శించారు. వీరు ఏరోజు ప్రజా సమస్యల పరిష్కారానికి గాని, అభివృద్ధి కోసం గాని పోరాటాలు చేయడం కానీ, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ధర్నాలు చేసిన దాఖలాలు లేదన్నారు. కేవలం అబద్దాలు, తనపై అసత్యాలు మాట్లాడటం, తాను అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని చెప్పడం, ప్రొద్దుటూరు లో ఏది జరిగినా తానే చేసినట్లు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేయడమే వీరి అజెండా అని విమర్శించారు. ప్రజా సేవ, సుస్థిర రాజకీయాల ద్వారా ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలే కానీ, ఎదుటి వారిపై అసత్య ఆరోపణల ద్వారా కాదని వివరించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల కమిషన్ కు వున్న అధికారాల ద్వారా అధిక నగదు కలిగి వుండటం పై తనిఖీలు చేయడం, సీజ్ చేయడం పరిపాటి అన్నారు. కానీ ఎన్నికల కోడ్ రాకమునుపే ఇలాంటి చర్యలు పోలీసులు చేయడం వలన జిల్లాలో తానే మొదట వ్యతిరేకించానని తెలిపారు. ఈ విషయాన్ని డిజిపి దృష్టికి తీసుకుని వెళ్ళేందుకు 19వ తేదీ అపాయింట్మెంట్ పొందానని, కానీ ఆయన అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా 23వ తేదీకి రీ అపాయింట్మెంట్ చేశారని వివరించారు. ఇదే విషయాన్ని ఎంపి ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశానని తెలిపారు. టిడిపి వారు ప్రజల ప్రక్షాన మాట్లాడరు కానీ, కేవలం ప్రజలు, వ్యాపారులు తనకు దగ్గర కాకూడదనే అసత్య వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. నిజానిజాలు ప్రజలకు తెలుసని కానీ ఏ కొద్ది మందైనా వారి అసత్యాలు నమ్మకపోతారా అనేది వారి ఆకాంక్ష అన్నారు. కడప జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో డబ్బు సీజ్ చేశారని, సీఎం సొంత నియోజకవర్గంలో, డిప్యూటీ సీఎం అంజాద్ బాష, సీఎం మేనమామ నియోజకవర్గంలో కూడా ఈ దాడులు జరిగి నగదు సీజ్ చేశారని గుర్తించాలన్నారు. ఎస్పీ, డిఐజి, డిజిపి అనుమతి లేకుండా పోలీసులు ఇటువంటి చర్యలు చేయరని తెలియదా అని ప్రశ్నించారు. కేవలం ఇబ్రహీం మైనార్టీ సిఐ అనే ప్రవీణ్ అతనిని టార్గెట్ చేశారని తెలిపారు. తన దగ్గర ఒక రూపాయి కూడా అవినీతి సొమ్ము లేదని, కేవలం దాతృత్వం తోనే సహాయం చేస్తున్నానన్నారు. ప్రస్తుతం సగర కులస్తుల కళ్యాణ మండపం కోసం స్థలం కొనుగోలుకు సహాయం చేయడం తనకు ఆనందకరమన్నారు. తాను ప్రజలకు దానం చేయకూడదనే టిడిపి వారి కుట్ర అన్నారు. వారు ఇంత చేసిన టికెట్ వచ్చేది ఒకరికే అన్నారు. తనకు అసమర్థత, నిజాయితీ లేని రాజకీయ ప్రత్యర్థులు వుండటం దౌర్భాగ్యమన్నారు. వీరికి రానున్న ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు, రాష్ట్ర సగర కార్పోరేషన్ డైరెక్టర్ మురళీ, ఉప్పర సంఘం నాయకులు జగన్, తదితరులు పాల్గొన్నారు.



## సగర కులస్తుల కళ్యాణ మండపం విషయంలో మాట నిలుపుకున్నా





- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 21(శ్రీచక్ర) :**

సగర కులస్తుల కోరిక మేరకు ప్రొద్దుటూరులో కళ్యాణ మండపం ఏర్పాటు జరగనుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక రెడ్డి కళ్యాణ మండపం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సగర కులస్తుల కళ్యాణ మండపం నిర్మాణానికి 1 ఎకరా 25 సెంట్ల స్థలం కొనుగోలుకు 75 లక్షల విరాళం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కళ్యాణ మండపం పూర్తయిన తర్వాత తొలి ప్రాధాన్యత సగర కులస్తుల వివాహాలకే ఇవ్వాలని, వారి వివాహాలు లేని తేదీలలో మాత్రమే ఇతర కులస్తులకు అవకాశం కల్పించాలని, సగర కులస్తుల వివాహాలకు కేవలం మెయింటెనెన్స్ ఛార్జీలే వసూలు చేయాలని వివరించారు. ఇతర కులస్తుల వివాహాల ద్వారా వచ్చిన నగదును సగర కులస్తుల సంక్షేమం, అభివృద్ధికే వినియేగించాలన్నారు. ఈ డబ్బు విషయంలో నిజాయితీ, జవాబుదారీగా వుండే సమర్థులకే ఇవ్వాలన్నారు. సంవత్సరం క్రితం సగర కులస్తులకు తాను ఇచ్చిన మాట ఇప్పుడు నిలుపుకున్నానని, తాను ఎవరికైనా మాట ఇస్తే ఆ మాట తీర్చువరకు తనకు శక్తి ఇవ్వాలని పరమేశ్వరుని కోరుకుంటానన్నారు. త్వరితగతిన సగర కులస్తులంతా ఏకత్రాటి పైకి వచ్చి విరాళాలిచ్చి ఈ కళ్యాణ మండపం నిర్మించాలని సూచించారు. రాచమల్లు కులం పేదరికం, మతం మానవత్వం అని, సాయం చేయడమే తనకు తెలుసని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ మహిళా పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, వైసీపీ నాయకులు, రాష్ట్ర సగర కార్పోరేషన్ డైరెక్టర్ మురళీ, సగర సంఘం జిల్లా అధ్యక్షుడు మజ్జారి వీర మోహన్, సంఘం రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు బాలగంగాధర తిలక్, జిల్లా కోశాధికారి జోడు విశ్వప్రసాద్, నాయకులు బండి కిషోర్, సీతంపల్లె రవి, జగన్, వెంకట సుబ్బయ్య, ఖాదరాబాద్ సుబ్బయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## తాము ధనం ఇచ్చి జన సమీకరణ చేయలేదు

- మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, జనవరి 21(శ్రీచక్ర) :**

నిరాధార ఆరోపణలు చేయడం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి సరికాదని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన కడప పార్లమెంటరీ పరిధిలోని కమలాపురం నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రా కదలి రా సభకు 500 నగదు, మద్యం, బిరియానీ ఇచ్చి తాము జనాన్ని సమీకరించామని ఎమ్మెల్యే చెప్పడం సరి కాదన్నారు. అదే రోజు విజయవాడ లో జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభకు ఎమ్మెల్యే తీసుకెళ్లిన వారికి రవాణా, భోజన సదుపాయాలు కల్పించిన విధంగానే తాను కల్పించానని స్పష్టం చేశారు. తాను డబ్బులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే నిరూపించగలరా అని ప్రశ్నించారు. సీఎం జగన్ చెప్పిన మద్యపాన నిషేధం ఏమైందన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు. తమ పార్టీ అధికారంలో వున్న సమయంలో ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్ఆర్ ను కూడా తాను అవసరమైన ప్రతి సారి కలిసేవాడినని, ఎమ్మెల్యే ఇప్పుడు వారి సీఎంను ఎన్ని సార్లు కలిసారో తెలపాలన్నారు. జగన్ పరదాల చాటు ముఖ్యమంత్రి అన్నారు. స్టీల్ ప్లాంట్ కూడా స్వంత జిల్లాలో కట్టలేని దుస్థితి వుందన్నారు. ప్రొద్దుటూరు లో కూడా మున్సిపల్ నిధులు కాకుండా ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి నిధులు కూడా అభివృద్ధి కి తేలేదని విమర్శించారు. ప్రొద్దుటూరు లో క్లాక్ టవర్ నిర్మాణం వలన ప్రజా ధనం దుర్వినియోగమని, ఆ స్థానంలో కాంప్లెక్స్ కట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, చౌడం వెంకట కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలు త్రాగి రొమ్ము గుద్దిన చందంగా రవీంద్రనాథరెడ్డి వ్యాఖ్యలు

- గుండ్లకుంట శ్రీరాములు



**కడప సిటీ, జనవరి 21(శ్రీచక్ర) :**

కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ గారి పర్యటన విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి కమలాపురం ఎమ్మెల్యే ఉలిక్కిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఒక మర్రి వృక్షం లాంటిదని, వైయస్ఆర్సీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, బిఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్, వీరంతా కాంగ్రెస్ పార్టీ లో ఓ నామాలు దిద్దిన వారని గుర్తుపెట్టుకోవాలి. ఈరోజు మేము పెద్ద నాయకులు అయిపోయామని, తల్లిపాలు తాగి తల్లి రొమ్మునే గుద్దెన సామెత ప్రకారంగా ఈ నాయకులు వ్యవహరిస్తున్నారు అని ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకం చేశారు.కాంగ్రెస్ పార్టీ ద్వారా చింతకొమ్మదిన్నె జడ్పిటిసి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు, కడప మేయర్ పదవులు అలంకరించిన ప్రస్తుత కమలాపురం వైఎస్ఆర్సిపి శాసనసభ్యులు పి రవీంద్రనాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మీద చేసిన కామెంట్ ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రితమ్ రెడ్డి మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు షర్మిల మరో పది రోజుల్లో కడప జిల్లా పర్యటనకు వస్తారన్నారు. అప్పుడు ప్రతి ఒక్క కార్యకర్తలతో కలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పిసిసి డెలిగేట్ పొట్టి పార్టీ చంద్రశేఖర్ రెడ్డి, పిసిసి మైనార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ ఖాన్, ధ్రువ కుమార్ రెడ్డి,పాలగిరి శివ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు భరోసా ఇచ్చిన పాస్టర్ బండి ఏసన్న

**కడప సిటీ, జనవరి 21(శ్రీచక్ర) :**



కడప పట్టణంలోని రామాంజనేయ పురం దండోరా కాలనీ అందు ఇమ్మానుయేలు ప్రార్థన మందిరంలో తండ్రి లేనటువంటి ఒక నిరుపేద కుటుంబంలో జన్మించిన సుశాంతి, 20వ జన్మదిన సందర్భంగా ఆ సంఘ కాపరి బండి ఏసన్న మాట్లాడుతూ, ప్రతి ఒక్క వ్యక్తి దేవుని యందు భయభక్తులతో జీవించాలి అన్నారు. అట్లా జీవించిన ప్రతి ఒక్క కుటుంబము ఎదుగుదల ఎవరు ఆపలేరు అన్నారు. ఈ సందర్భంగా సుశాంతితో కేక్ కట్ చేపించినారు. ఆయన మాట్లాడుతూ ఈ సంఘంలో కానీ, ఈ ఏరియాలో కానీ ఎవరైనా అనాథ పిల్లలు ఉన్నా, నిరుపేద పిల్లలున్న, వారి తల్లిదండ్రులు భయపడాల్సిన అవసరం లేదన్నారు. దేవుడు నాకిచ్చినటువంటి ఆశీర్వాదాన్ని బట్టి లేదా పిల్లల పెళ్లిలకైనా,వారి చదువులకైనా నేను సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.

# జైల్ కన్నా హాస్టల్లో పరిస్థితి మరి దారుణం మా గోడు వినవా మహా ప్రభో..

**ఒంగోలు, జనవరి21(శ్రీచక్ర) :**

కొనకనమిట్ల మండలం పెదారికట్ల గ్రామంలో ఎస్సీ బాలుర వసతి గృహాన్ని, "బహుజన పోరాట సమితి" వ్యవస్థాపక అధ్యక్షులు వంగేపురపు కార్తీక్ రాజు.. తనిఖీ చేయడం, జరిగింది. ఈ హాస్టల్ చాలా అధ్వానంగా ఉంది కనీసం సొంత భవనం లేదు. ఒకే రూమ్‌లో 50 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు, అక్కడే భోజనం చేస్తారు, మరుగుదొడ్లు మరీ దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని మాటలు మాత్రమే చెప్తుంది. దళిత పిల్లలు చదువుకునేటువంటి హాస్టల్ జైల్ కంటే, దారుణంగా ఉంది. కనుక తక్షణమే హాస్టల్ ను అధికారులు సందర్శించి దీనిపై చర్యలు, తీసుకోవాలని బీపీఎస్ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బహుజన పోరాట సమితి కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు బొప్పరాజు చంద్రకాంత్ కూడా పాల్గొనడం జరిగింది.



# అంగన్‌శాడీలపై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పోకడ విడనాడాలి

- కేవీపీఎస్, వ్యవసాయ కార్మిక సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు



**ఒంగోలు, జనవరి21(శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశత్వం వీడి అంగన్ వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదివారం ఒంగోలు కలెక్టరేట్ ఎదుట జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత, ప్రజా సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈరౌండ్ టేబుల్ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 12 నుండి సమ్మె చేస్తున్నారని నేటికి 41 రోజులకు చేరిందని తెలిపారు. పదే పదే విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం స్పందించక పోవడంతో తప్పక సమ్మె లోకి వెళ్ళే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వమే కల్పించిందని, ప్రక్క రాష్ట్రం లో కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువ జీతం మనరాష్ట్రంలో అంగన్వాడీ లకు ఇస్తామన్న ముఖ్యమంత్రి వాగ్దానం నెరవేరలేదని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పంచాలని, గ్రాట్యుటీ, పెన్షన్అమలు చెయ్యాలని, పర్యవేక్షణ పేరుతో వేదింపులు ఆపాలని మొదలగు న్యాయ బద్ధమైన కోర్కెలను వెంటనే పరిష్కరించాలనీ వారు కోరుతుంటే వారి మీద అప్రజాస్వామికంగా ఎస్మా లాంటి చట్టాలను ప్రయోగించి అమానుషమని అన్నారు అట్టడుగునున్న దళిత గిరిజన బలహీన వర్గాల కుటుంబాల్లోని గర్భిణీ స్త్రీలు బాలింతలు పసిపిల్లలకు సేవలు అందిస్తున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వ వ్యవహరిస్తున్న తీరును వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. న్యాయసమ్మతంగా శాంతియుతంగా వారు చేస్తున్న సమ్మెను మానవతా హృదయంతో పరిశీలించి ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం పంతాలు వీడి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని విలేకరుల సమావేశంలో తెలియజేసినారు . ఇందులో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ దళిత ఉద్యమ ప్రముఖ న్యాయవాది బుద్ధ కోటి, అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈదర అన్నపూర్ణ ,ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జిల్లా వ్యవసాయ సంఘం కార్యదర్శి కంకణాల ఆంజనేయులు శ్రామిక మహిళ జిల్లా, కన్వీనర్ పి కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో చిట్టి ఆంజనేయ స్వామి ఆలయంలో స్వచ్ఛ తీర్ద్



**ఒంగోలు టౌన్, జనవరి21(శ్రీచక్ర) :**

అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర దామోదర్ మోదీ పిలుపు మేరకు స్వచ్ఛ తీర్థ్ పేరిట దేశంలోని ఆలయాలను హిఃదూ బంధువులు శుభ్రం చేస్తున్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా ఒంగోలు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి తీగల సత్యవతి ఆధ్వర్యంలో లాయర్ పేట రైతు బజార్ ఎదురుగా గల చిట్టి ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం స్వచ్ఛ తీర్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని చిమ్మి గ్రిల్స్ కు ఉన్న మట్టిని తుడిచారు. అనంతరం నీటితో నేలను శుభ్రపరిచారు, తదుపరి ముగ్గులు దిద్దారు. కార్యక్రమంలో ఎయిమ్స్ క్లబ్స్ పూర్వ జాతీయ అధ్యక్షులు రాధ రమణ గుప్తా జంధ్యం, ఎయిమ్స్ క్లబ్ ఒంగోలు పూర్వ కార్యదర్శి నేరెళ్ల శ్రీనివాసరావు, బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఇంచార్జి తీగల సత్యవతి, బీజేపీ ఒంగోలు నగర మహిళా మోర్చా అధ్యక్షురాలు ధనిశెట్టి పావని, బీజేపీ జిల్లా ఉప అధ్యక్షురాలు జజ్జర కృష్ణ వేణి, బీజేపీ ప్రకాశం జిల్లా మీడియా ఇంచార్జి ధనిశెట్టి రాము, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి కుంచాల వెంకట శివ తదితరులు పాల్గొన్నారు.

# అనుకున్న పనులు జరగాలంటే..!

సాధారణంగా కొంతమందికి అనుకున్న పనులు అనుకున్నట్టు జరుగుతాయి.కాని మరి కొంతమందికి వారు అనుకున్న పనులు అస్సలు జరగవు అని దిగులు పడుతూ ఉంటారు.అంతేకాక వారు ఆర్థిక సమస్యలు,ఉద్యోగ సమస్యలు,వివాహ సమస్యలు ఒక్కటేమిటి పళ్ళు రకాల సమస్యలతో బాధపడుతున్నప్పుడు వారికి ఏమైన గ్రహదోషాలు ఉన్నాయేమో అని జ్యోతిష శాస్త్రం నిపుణులను కలుస్తూ,కొన్ని నివారణ పాటిస్తూ డబ్బులు ఖర్చు చేసుకుంటూ ఉంటారు.కానీ అలాంటివి ఏమీ అవసరం లేదని ఆదివారం పూట సూర్య భగవాన్ ని కొలుస్తూ, పదార్థాలను దానం చేయడం వల్ల,వారికి ఎటువంటి గ్రహదోషాలు ఉన్నా కూడా తొందరగా తొలగిపోతాయని వేద పండితులు చెబుతున్నారు.

# జడ్పిటిసికి ఇన్‌చార్జీ వద్దు.. బుర్రానే కావాలి

- పీసీ పల్లి వైఎస్ఆర్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు



**కనిగిరి, జనవరి21(శ్రీచక్ర) :**

కనిగిరి నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఇన్చార్జిగా దద్దాల నారాయణ మాకు వద్దు బుర్రా మధుసూదన్ యాదవ్ కావాలి పీసీ పల్లి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతినిధులు ఆదివారం మండల కేంద్రం వైయస్సార్ విగ్రహం వద్ద పులి వెంకటేశ్వర్ రెడ్డి, గుర్రం మాల్యాద్రి, జెసిఎస్ కన్వీనర్ శీలం అన్నారు. బుర్రా మధుసూదన్ యాదవ్ ని కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి నుంచి తప్పించటాన్ని పెద చెర్లోపల్లి మండల పరిధిలోని 18 పంచాయతీల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముక్త కంఠంతో ఖండించి నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తక్షణమే ఇంచార్జ్ గద్వాల నారాయణ మార్చి బుర్ర మధుసూదన్ యాదవ్ కి బాధితులు అప్పగించాలని యూత్ అధ్యక్షులు మేకల మాళ్యాద్రి, మండల అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ యేరువ నరసింహం, అన్నారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి నరసింహ రెడ్డి, సర్పంచ్లు నల్లగంగుల శ్రీను,మచ్చా మాలకొండయ్య , ఎంపీటీసీ సభ్యులు ఆరుమూళ్ళ కుమారి, సచివాలయాల కన్వీనర్లు పరుచూరి రమేష్, మడతల ఓబుల్‌రెడ్డి, బొడ్డుబోయిన వెంకటేశ్వర్లు,కొండ్రెడ్డి గోపాల్ రెడ్డి, డబ్బుగొట్టు వేణుగోపాల్,మన్నం బాబు,వేణు, బసవయ్య,కాకునూరి వెంకటేశ్వర్లు,ఉగ్రా రెడ్డి,దేశిరెడ్డి బ్రహ్మ, మాదాల క్రిష్ణా,రెడ్డి,మడతల వెంగళరెడ్డి,, కరణం మహాలక్ష్మయ్య, తోడేటి నాగేశ్వరరావు,వెన్నం దివ్య, మాజీ ఎంపీటీసీ కొడవటిగంటి సీమోను, మాదాల శ్రీను,తపాల శ్రీను,వల్లెం మాళ్యాద్రి,పిల్లి నాగిరెడ్డి,లెక్కల మాళ్యాద్రి, లెక్కల మణికంఠ, లెక్కల మాళ్యాద్రి,షద్రక్ బాబు, ,పెసల తిరపతయ్య ,కిషోర్,ఏసుపాదం, అత్యాల యోహాను, సురేష్, పెద్దిరెడ్డి చలమారెడ్డి,కుక్కపల్లి శ్రీను, కొలికి నరసింహం, కాంచాని రవి, మాళ్యాద్రి,మదు,వడ్డె శ్రీను, వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# డా.ప్రసన్న కుమార్ లంకా కు జ్యోతిష విద్వాన్ భూషణ్, బంగారు నంది పురస్కారం



**ఒంగోలు టౌన్, జనవరి21(శ్రీచక్ర) :**

ప్రముఖ జ్యోతిష్కులు డా. లంకా ప్రసన్న కుమార్‌ను టి.ఎన్.ఆర్ ఫౌండేషన్, లిటిల్ ఛాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియాల సంయుక్త ఆధ్వర్యంలో జ్యోతిష విద్వాన్ భూషణ్ పురస్కారంతో పాటు బంగారు నంది పురస్కారం అందజేశారు. స్థానిక శర్మ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెప్మా పిడి తేళ్ళ రవికుమార్, డా. ఏ. శ్రీనివాసరావు, అకాడమీ అధ్యక్షులు డా. కొలకలూరి రవిబాబులు అతిధులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నజీర్ అహ్మద్, బుచ్చేశ్వరరావులు మాట్లాడుతూ రిపబ్లిక్ డే పురస్కారాలలో భాగంగా ఐకాన్ అవార్డ్స్ జ్యోతిష రంగంలో విశేష కృషి చేస్తూ, తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్న డా. లంకా ను సన్మానించడం అన్నడంగా ఉందన్నారు. అనంతరం పురస్కారం గ్రహీత డా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ తనకు ఈ బంగారు నంది, విద్వాన్ భూషణ్ పురస్కారం రావడం సంతోషం గా ఉందన్నారు. ఇలాంటి పురస్కారలతో మన కీర్తి ఇంకా పెరుగుతుందని, బాధ్యత కూడా పెరుగుతుందని, తను ఇంకా ఈ రంగంలో ఇంకా కృషి చేసి మంచి పేరు సాధించేలా కృషి చేస్తా అన్నారు. ఈ సందర్భంగా డా.లంకా ను పలువురు జ్యోతిష్కులు, సాహితీ అభిమానులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

# పేదల పెన్నిధి రావులపల్లి చెంచయ్య

- వర్ధంతి సభలో మున్సిపల్ ఛైర్మన్ బాలమురళీకృష్ణ




**మార్కాపురం, జనవరి 21 (శ్రీచక్ర) :**

నమ్మిన సిద్ధాంతం కోసం ఉన్నతమైన ఉద్యోగాన్ని వదులుకొని కమ్యూనిస్టు పార్టీలో చేరి తుది శ్వాస వరకు పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషిచేసిన గొప్ప వ్యక్తి, ఆదర్శప్రాయులు రావులపల్లి చెంచయ్య అని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అన్నారు. దివంగత రావులపల్లి చెంచయ్య 18వ వర్ధంతి సభ భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ) ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నియోజకవర్గ పార్టీ కార్యదర్శి అందే నాసరయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బాలమురళీకృష్ణ మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశంలో తొలితరం కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా, ముఖ్యంగా వ్యవసాయ కూలీలు, రైతుల సమస్యలపై అకుంఠిత దీక్షతో పోరాటాలు చేసిన ధన్యజీవి చెంచయ్య అని అన్నారు.వై పాలెం నియోజకవర్గం నుండి సిపిఐ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి అతి తక్కువ ఓట్లతో చెంచయ్య ఓటమి చెందినప్పటికీ, అధికారంతో సంబంధం లేకుండా ప్రజలతో మమేకమై పలు సమస్యలపై పోరాడిన నాయకులు చెంచయ్య అని ఆయన సేవలను కొనియాడారు.నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య మాట్లాడుతూ రావులపల్లి చెంచయ్య చేసిన ప్రజా పోరాటాలు పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అయ్యగానిపల్లె, మేడపి తదితర గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు భూ పంపిణీ కోరుతూ పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టి విజయవంతం చేశారని ఆయన అన్నారు. చెంచయ్య ఉన్నత రైతు కుటుంబంలో జన్మించినప్పటికీ అట్టడుగు వర్గాల పక్షపాతిగా ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలను కొనసాగించారని ఆయన గుర్తు చేశారు.చెంచయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన ఆశయాలు, లక్ష్యాలు ఎప్పుడు మా మదిలో మెదులుతూనే ఉంటాయని నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య అన్నారు.ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కె కాసిం మాట్లాడుతూ చెంచయ్య పోరాటాలు మా తరం కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా రావులపల్లి చెంచయ్య చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ పార్టీ నాయకులు అందే నాసరయ్య, ఎస్ కె కాశిము తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు టి రేణుక దేవి, ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఎన్ వి రమణ లు పాల్గొన్నారు.

# చెడు కొలెస్ట్రాల్‌ని చక్కగా కరిగించే గింజలివే..!

ఈ మధ్యకాలంలో చాలామంది ఆహారపు అలవాట్లు జీవన శైలి కారణంగా శరీరంలో అధిక కొవ్వు పేరుకుపోతోంది.దీనివల్ల అధిక బరువు పెరగడమే కాకుండా,గుండె సమస్యలు,మధుమేహం,అధిక బిపి వంటి దీర్ఘకాళిక సమస్యలను కూడా ఎదుర్కోవాల్సి వస్తోంది.దీనిని ఇలాగే కొనసాగిస్తే ప్రాణాంతకం అయ్యే అవకాశం కూడా ఉంటుంది.ఇలాంటి సమస్యలకు సోంపు వాటర్ చాలా బాగా ఉపయోగపడతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.మరియు ఈజీగా చెడు కొలెస్ట్రాల్ కరిగించడానికి ఆరోగ్యకరమైన పద్ధతి కూడా అని కూడా సూచిస్తూ ఉన్నారు.అసలు సోంపు వాటర్ ని ఎలా తయారు చేసుకోవాలో,దాన్ని ఎలా వాడాలో తెలుసుకుందాం పదండి.. దీనికోసం ముందుగా ఒక టేబుల్ స్పూన్ సోంపు గింజలను తీసుకొని,ముందు రోజు రాత్రి ఒక గిన్నెలో నానబెట్టుకోవాలి.ఇలా నానబెట్టిన గింజలను స్టవ్ పై ఉంచి బాగా ఉడకనివ్వాలి.ఇది బాగా రంగు మారిన తర్వాత దించి,గోరువెచ్చగా అయ్యేంతవరకు చల్లారనివ్వాలి.ఇప్పుడు ఇందులో రెండు చుక్కల ఆపిల్ సిడర్ వెనిగర్ వేసి,ఒక స్పూన్ తేనె కలిపి తాగాలి.ఇలా రోజు ఉదయాన్నే పరగడుపున సోంపు నీళ్లను తీసుకోవడం వల్ల ఇందులో ఉన్న ఫైబర్ కంటెంట్ ఆకలిని కంట్రోల్ చేస్తుంది.దీనితో మీరు తినే ఆహారం తక్కువగా తీసుకుంటారు.కాబట్టి శరీరం శక్తి అందనప్పుడు పేరుకుపోయిన కొవ్వునే కరిగించి ఉపయోగిస్తుంది.దీనితో ఆరోగ్యకరమైన పద్ధతిలోనే ఆ కొవ్వు కరిగి బరువు తగ్గవచ్చు. సోంపు వాటర్ తాగడం వల్ల శరీరం డీటాక్సిఫై అవుతుంది.దీనితో మలినాలు,వ్యర్థాలు వంటివి బయటకి వెళ్ళిపోతాయి.మరియు ఇందులో ఉండే జింక్, ఫాస్పరస్,మాంగనీస్ వంటి పోషకాలను సరైన క్రమంలో శరీరం గ్రహించుకుంటుంది.దీని వల్ల గుండె చుట్టూ పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ఈజీగా కరుగుతుంది. అంతేకాక ఈ నీళ్లను చిన్నపిల్లలకు సరైన మోతాదులో ఇవ్వడం వల్ల వారి మెటపాలిజం రేటు పెరిగి,మెదడు మెరుగుపడుతుంది.

# ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలపడమే లక్ష్యం





- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి
- ఆత్మకూరు నియోజకవర్గానికి రూ.1700 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం అందించిన జగనన్న
- ఎమ్మెల్యే మేకపాటి విజయీభవ యాత్రకు ఘన స్వాగతం.
- ప్రతి గ్రామాభివృద్ధికి ప్రత్యేక మెనిఫెస్టో
- అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి.
- ప్రజలతో మమేకమై పర్యటన సాగించిన ఎమ్మెల్యే

**ఆత్మకూరు నియోజకవర్గం, జనవరి 21 (శ్రీచక్ర) :**

ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలపడమే మా అజెండా అని, రానున్న మూడు నెల్లలో ప్రతి రోజు రెండు, మూడు పంచాయతీల్లో పర్యటించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని వివరిస్తూ రాబోయే రోజుల్లో ఆ గ్రామాలకు మళ్లీ మేము చేసే పనులను వివరించేందుకే విజయీభవ యాత్ర ముఖ్య ఉద్దేశ్యమని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం ఏఎస్ పేట మండలం హసనాపురంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదివారం విజయీభవ యాత్రను ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. తొలుత గ్రామంలోని భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ఎంపీయుపి పాఠశాల ప్రహరీగోడనిర్మాణం పూర్తి కావడంతో ఎమ్మెల్యే మేకపాటి ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం విజయీభవ యాత్రను ప్రచారరథం మీదుగా ప్రజలందరి ఆశీర్వదాలు తీసుకుంటున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సాగారు. ఈ సందర్భం గ్రామంలో పలువురు చేనేత, ఇస్త్రీ దుకాణాన్ని ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందుతున్న వారితో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆప్యాయంగా మాట్లాడారు. ఇస్త్రీ దుకాణంలో స్వయంగా బట్టలను ఇస్త్రీ చేసి వారిని స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల రూపంలో రూ.1400 కోట్లు అందచేశారని వివరించారు. మరో రూ.300 కోట్లు మౌళిక సదుపాయాల కల్పన కోసం అందచేశారని, దీంతో మొత్తం రూ.1700 కోట్లను ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేశారని వివరించారు. ప్రతి ఇంట్లో ప్రజలు ముఖ్యమంత్రి జగనన్న అందచేసిన సంక్షేమ పథకాల ద్వారా ఏ మేరకు లబ్ది పొందారో స్వయంగా వారితోనే మాట్లాడడం జరుగుతుందని, అదే విధంగా సచివాలయం పరిధిలో అందచేసిన అభివృద్ధి గురించి వివరిస్తామని, రాబోయే రోజుల్లో ఆ గ్రామాలకు అందచేసే సంక్షేమ, అభివృద్ధి పనులను వివరిస్తామని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధి కోసం ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేశామని, ఐఐటీ తిరుపతి వారి సహకారంతో ఎంఎస్ఎంఏ పార్కులో పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు ఇంకా ఆరు నెలల వ్యవధిలో పరిశ్రమలు ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వివరించారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక మెనిఫెస్టోను ఏర్పాటు చేస్తామని అన్నారు. మన ప్రభుత్వం ఇప్పటి వరకు సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్ లు, మిల్క్ చిల్లింగ్ సెంటర్లు, నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి పనుకలు, సంక్షేమ పథకాలకు అధిక మొత్తంలో నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి కుటుంబం తమ కుటుంబంలో ముఖ్యమంత్రి అందచేసిన సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని కోరుతున్నామని అన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆత్మకూరు నియోజకవర్గానికి సంబంధించి మెనిఫెస్టోలో ప్రకటించే విధంగా కోరడం జరిగిందని, మెట్ట ప్రాంత ప్రజలకు అవసరమైన హైలెవల్ కెనాల్ పూర్తి చేయడంతో పాటు ఆత్మకూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం, రోడ్లు, డ్రైన్లు తదితర మౌళిక సదుపాయాల ఏర్పాటు కోసం ప్రణాళికలు సైతం సిద్ధం చేసి అందచేశామని అన్నారు. ఇంకా మిగిలిన అభివృద్ధి పనులను మెనిఫెస్టోలో పొందుపరచాలని కోరామని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీలో పర్యటించి ప్రజలతో మాట్లాడేందుకు విజయీభవ యాత్రను ప్రారంభించామని అన్నారు. ముఖ్యమంత్రి కోరిన మేరకు 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధించేలా ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు.

# ఇచ్చిన హామిని నిలబెట్టుకోవడం సంతోషాన్ని కలిగించింది





- రామస్వామిపల్లి-నల్లగొండ్ల రోడ్డు, కావేజ్ వే నిర్మాణాలకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే
- జగనన్న రాష్ట్రంలో రూ.3లక్షల కోట్లు ప్రజలకు అందచేశారు
- ఒక్కే చోట అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రయత్నించింది

**ఆత్మకూరు నియోజకవర్గం, జనవరి 21 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలో గ్రామ స్థాయిలోనే ప్రజలందరికి సేవలందించి పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిదేనని, 18 నెలల క్రితం జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామిని నెలబెట్టుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ఎన్నో దశాబ్దాలుగా గండ్లవీడు, వెన్నవాడ తదితర గ్రామాల ప్రజలు కోరుతున్న రామస్వామిపల్లి-నల్లగొండ్ల వరకు రోడ్డు నిర్మాణం, బొగ్గేరుపై కాజ్ వే నిర్మాణాలకు శంఖుస్థాపన చేయడం ఎంతో శుభపరిణామమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం గండ్లవీడు గ్రామంలో రూ.9.33 కోట్ల వ్యయంతో రామస్వామిపల్లి-నల్లగొండ్ల వరకు రోడ్డు నిర్మాణానికి, బొగ్గేరుపై కాజ్ వే నిర్మాణానికి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి నియోజకవర్గంలోని నాయకులు, ప్రజాప్రతినిధులతో కలసి ఆయన శంఖుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు ఉప ఎన్నికల సమయంలో ఈ ప్రాంతానికి ప్రచారానికి వచ్చిన సమయంలో ఇక్కడి ప్రజలు తనను కోరిన ఒకేఒక్క కోరిక ఆత్మకూరు మండలాన్ని కలుపుతూ రోడ్డు నిర్మాణామేనని, ఆ సమయంలోనే తాను ప్రజలందరికి ఒకటే తెలిపానని, తప్పక మీకు ఇచ్చిన మాట నెరువేరుస్తానని తెలిపానన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో 82 వేల ఓట్ల మెజారిటితో విజయం సాధించిన అనంతరం ఈ గ్రామానికి ఇచ్చిన హామిని నెరవేర్చేందుకు ఈ గ్రామానికి చెందిన నాయకులు సమిష్టిగా కృషి చేశారని, వారిందరిని గ్రామస్తులు అభినందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన సంస్కరణల ఫలితంగా ప్రజలందరికి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు అందాయని, ఇప్పటి వరకు రాష్ట్రంలో రూ.3 లక్షల కోట్లను ప్రజలందరికి అందచేయడం జరిగిందని అన్నారు. పడకండ్ల పంచాయతీలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాల కింద ఇప్పటి వరకు రూ.27 కోట్లు అందచేశారని, గత ప్రభుత్వ హయాంలో రూ.2 కోట్లు మాత్రమే అందచేశారని, ఇది ప్రజలందరూ గుర్తుంచుకోవాలన్నారు. జగనన్న ప్రతి సభలో ఒక మాటే చెబుతున్నారని, మీ ఇంట్లో సంక్షేమం అందితేనే నాకు ఓటు వేయాలని కోరుతున్నారని, అందరికి సంక్షేమాన్ని అందించడంతోనే ఆయన ధైర్యంగా ఆ మాట చెప్పగలుగుతున్నారని, ప్రతిపక్ష పార్టీలు ఇలా అడిగే ధైర్యం ఉందా అన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందడంతో నాడు నేడు ద్వారా విద్యార్థుల చదువులు అభివృద్ధిలోకి రావడం, సచివాలయ వాలంటీర్ల వ్యవస్థల ద్వారా గడప దాటకుండానే వారి ఇంటికి సంక్షేమం అందుతుందని, ఇలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిందని గుర్తు చేశారు. గతంలో అధికారంలో ఉన్న ప్రతిపక్ష పార్టీ ఒకే ప్రాంతాన్ని అభివృద్ది చేసేందుకు ప్రయత్నాలు సాగించారని, అమరావతిలో మౌళిక సదుపాయాలు కల్పనకు రూ.5లక్షల కోట్లు అవసరమన్నారని అన్నారు. ఇలా ఒకే ప్రాంతం అభివృద్ధి చెందితే ప్రజలకు జరిగే మంచి ఏమిటన్నారు. జగనన్న ప్రభుత్వం రూ.3లక్షల కోట్లతో విద్య, వైద్యం, వ్యవసాయంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. 100 ఏళ్ల అనంతరం జగనన్న భూహక్కు, భూరక్ష పథకం ద్వారా గ్రామాల్లో రీ సర్వే పనులు చేపడుతున్నారని, దీని వల్ల రెవెన్యూ సమస్యలు తగ్గుముఖం పడుతున్నాయని అన్నారు. అంతేకాకుండా రైతుల సౌలభ్యం కోసం ఎన్నో జీఓలను తీసుకొచ్చి వారికి భూములను అందచేశారని వివరించారు. పడకండ్ల పంచాయతీలో చుక్కల భూముల సమస్య పరిష్కారం కావడంతో 60 మంది రైతులకు చెందిన 372 ఎకరాల సమస్యలు పరిష్కరించగలిగామని, అంతేకాక సర్వీస్ ఇనాం ద్వారా 45 మందికి 58 ఎకరాలు, సాదాబైనామా కింద 92 మంది, అసైన్ మెంట్ పట్టాల ద్వారా 4, నోషనల్ ఖాతాల సమస్యలనుపరిష్కరించడం ద్వారా 14 మంది రైతులకు రెవెన్యూ పరంగా సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు. పడకండ్ల పంచాయతీలో అవసరమైనంత మేర అభివృద్ధి పనులను గ్రామ నాయకులు కోరిన విధంగా మంజూరు చేయడంతో ప్రతి వీధిలో సిమెంటు రోడ్ల నిర్మాణాలు జరిగాయని, ఒక దేవాలయం, ఎస్టీ కాలనీలో రోడ్డు మాత్రమే మిగిలి ఉందని, అది కూడా పూర్తి చేయనున్నట్లు వివరించారు. ప్రతి కుటుంబ సంక్షేమం అభివృద్ధి కోసం శ్రమిస్తున్న మా జగనన్న ప్రభుత్వాన్ని మీరందరూ కళ్లారా చూశారని, గతంలో మాదిరిగా పచ్చకండువా కప్పుకున్న వారికి మాత్రమే పించన్లు, అభివృద్ధి పనులు అంటూ మన ప్రభుత్వంలో లేవని, ఇదంతా గమనించి మళ్లీ మన సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు.

# గోపన్నపాలెంకు ఓవరాల్ ఛాంపియన్షిప్

- వ్యాయామ కళాశాల విద్యార్థుల యూనివర్సిటీ స్థాయి ప్రతిభ




**దెందులూరు, జనవరి 21(శ్రీచక్ర) :**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమండ్రిలో ఈనెల 12 నుంచి జరిగిన యూనివర్సిటీ క్రాస్ కంట్రీ ఛాంపియన్షిప్ లో గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించారు వి గంగాభవాని, వి లావణ్య, భార్గవి తమ ప్రతిభను ప్రదర్శించి యూనివర్సిటీ స్థాయి ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. ఆదివారం గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతానియేల్ ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించిన గంగా భవాని, వీ లావణ్య, జి భార్గవి లను అభినందించి సత్కరించారు. కళాశాలకు తీసుకువచ్చిన ఓవరాల్ ఛాంపియన్షిప్ షీల్డ్ ను ప్రిన్సిపాల్ తో కలిసి కళాశాలలో ప్రదర్శించారు.

# గాలాయగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి వాల్ పోస్టర్ విడుదల చేసిన చింతమనేని



**దెందులూరు, జనవరి 21(శ్రీచక్ర) :**

గాలాయగూడెం గ్రామ దేవత శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాల వాల్ పోస్టర్ ను మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ విడుదల చేశారు. ప్రజలు ఉత్సవాలను విజయవంతనికి సహాయ సహకారాలు అందించి తన వంతు కృషి చేస్తానని చింతమనేని ప్రభాకర్ అన్నారు. దెందులూరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాలాయగూడెం గ్రామానికి చెందిన శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ సభ్యులు ఆర్కే బోర్వెల్స్ అధినేత, మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు ఏనుగు రామకృష్ణ, గాలాయగూడెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు పూజారి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు గాలయగూడెం పంచాయతీ వార్డు సభ్యులు పెద్దిశెట్టి నాని, పూజారి వెంకటరత్నం నాయుడు, పూజారి రాంబాబు, ఏనుగు సర్వేశ్వరరావు, దోరేపల్లి రమేష్. పూజారి దుర్గారావు, పూజారి ఠాగూర్, సాయన శాంతి కుమార్ ఉన్నారు.

# గునుపూడి గ్రామ దేవత శ్రీ ఆదిలక్ష్మి, శ్రీ రాజ్యలక్ష్మి, శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతర మహొత్సవం





**భీమవరం, జనవరి 21(శ్రీచక్ర) :**

భీమవరం, గునుపూడి గ్రామ దేవత శ్రీ ఆదిలక్ష్మి రాజ్యలక్ష్మి పోలేరమ్మ అమ్మవారి జాతర మహొత్సవం పూజా కార్యక్రమాలతో ఆదివారం ఉదయం ప్రారంభమైంది. భీమవరం 18 వ వార్డు పేరంటాల చెరువు గట్టు వద్ద ,రజక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ముప్పై మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలో పేరుగాంచిన కళాకారులతో, కళాబృందాలతో గ్రామ సౌఖ్యం కోసం ఈ జాతర నిర్వహించడం శుభదాయకమని జబర్దస్త్ నటుడు పంచ్ ప్రసాద్ అన్నారు. సంఘ సేవకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ ఏడు రోజులపాటు ఈ జాతర ఉత్సవాల్లో ప్రభ ఊరేగింపు, మహా జాతర ,అన్న సమారాధన, అమ్మవారికి పంచ హారతులు, అమ్మవారి పవళింపు సేవ, ప్రసాద వినియోగం కార్యక్రమాలతో ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారని గునుపూడి గ్రామ పెద్దలు, దాతలు, భక్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఆలయ అభివృద్ధి కమిటీ, దేవాదాయ శాఖ ధర్మకర్తల మండలి సహకారంతో నిర్వహిస్తూ వస్తున్నారని తెలిపారు. డప్పు వాయిద్యాలు, సన్నాయి మేళం ఆసాదుల గరగనత్యాలతో గ్రామ పొలిమేరల వరకు అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక యూత్ అసోసియేషన్ నాయకులు, ఆదిలక్ష్మి రజక సంఘం నాయకులు, ఆలయ అభివృద్ధి కమిటీ నాయకులు, ధర్మకర్తల మండలి చైర్మన్, భక్తులు పాల్గొన్నారు.

# భీమవరంలో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభ

**భీమవరం, జనవరి 21(శ్రీచక్ర) :**

మెంటేవారితోట సిపిఎం ఆఫీసు వద్ద ప్రపంచ కార్మికవర్గ మహానేత,పీడిత ప్రజల విముక్తిదాత,సోవియట్ విప్లవ రధసారధి కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభ ప్రజానాట్యమండలి గీతాలపనలతో ఘనంగా జరిగింది. సిపిఎం పార్టీ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి బి.బలరాం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కమిటీ తరపు ఘన నివాళలు,జోహార్లు అర్పించారు. ఆయన మాట్లాడుతూ కేవలం 54 సంవత్సరాల తన జీవితకాలంలో లెనిన్ ప్రపంచ కార్మిక విప్లవ ప్రగతిపై చెరగని ముద్ర వేశాడు. మార్క్సిజం అనే సృజనాత్మక శాస్త్ర సారాన్ని సమగ్రంగా అవగాహన చేసుకుని, దాన్ని సమకాలీన సమాజ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది రష్యన్ విప్లవాన్ని విజయపథంవైపు నడిపించిన గొప్ప విప్లవ మహానేత లెనిన్ అని కొనియాడారు. లెనిన్ అశేషమైన కృషి ఫలితంగా ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్టు దేశంగా సోవియట్ యూనియన్ ఆవిర్భవించడానికి .లెనిన్ నాయకత్వంలో విప్లవ విత్తనాలు నాటి ప్రజలను, కార్మిక వర్గాన్ని దోపిడి అంతానికి కార్యోన్ముఖుల్ని చేసిందన్నారు. రష్యా సామ్రాజ్యవాదుల, దోపిడీ శక్తుల్కైన నిరంకుశ జార్ ప్రభువు ఫ్యూడల్ పాలన నుండి లెనిన్ నాయకత్వంలో విముక్తిల్ని చేసిన తొలి ఎర్రజెండా దేశం సోవియట్ అని బలరాం అన్నారు. ప్రజలందరికీ తిండి, బట్ట




ఉపాధి,నీడ,సాంఘికభద్రత,వేతన గ్యారెంటీ కల్పించింది. స్త్రీలు సమాన హక్కులు,రక్షణ పొందారు. కార్మికవర్గ, పీడిత వర్గ రాజ్యంగా విరాజిల్లింది. విప్లవాన్ని సాధించడం, నిలబెట్టడంలో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అశేష,వీరోచిత త్యాగాలు లెనిన్ సారధ్య పాత్ర అమోఘమైనదన్నారు. నేడు వేళ్ళూనికుని ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థ ఎన్నడూ తనంత తానుగా పతనం కాదు. దాన్ని కూలదోయవలసిందే. పెట్టుబడిదారీ పాలనపైన రాజకీయ దాడిని తీవ్రతరం చేయటానికి ప్రజా పోరాటాలు, వర్గపోరాటాలు ఉధృతం చేయాలి. సమాజంలో బలమైన భౌతిక శక్తిగా కార్మిక వర్గం ఎదిగితేనే పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోయగలం అని బలరాం అన్నారు. ప్రజలంతా లెనిన్ నమ్మిన సిద్ధాంతంలో నడిస్తే కార్మిక వర్గ సమాజాన్ని ఏర్పాటుచేయవచ్చు ఈ పెట్టుబడీదారి వ్యవస్తును కూలదోసి సమసమాజం స్థాపించవచ్చు కార్మికవర్గం, ప్రజలంతా నడుంబిగించాలని బలరాం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వాసుదేవరావు, జిల్లాకమిటీ సభ్యులు ఎం.వైకుంఠరవు, జక్కంశెట్టి సత్యనారాయణ, బి.జార్జి,మామిడిశెట్టిరామాంజనేయులు కార్యకర్తలు మల్లిపూడి రామాంజనేయులు, త్రిమూర్తులు, వరలక్ష్మి, కోదండం తదితరులు పాల్గొన్నారు.

## భీమవరంలో అంగన్‌వాడీలు సమ్మెకు మద్దతుగా పలు సంఘాలు



**భీమవరం, జనవరి 21(శ్రీచక్ర) :**

జగనన్న నిన్ను గెలిపించి తప్పు చేశామన్న మా సమస్యలు పరిష్కరిస్తాం అనుకున్నాము కానీ మమ్మల్ని రోడ్లు పాలు చేస్తావని అనుకోలేదు అన్న అని చెంపల్ని చేతులతో కొట్టుకుంటూ వినుతంగా నిరసనలు తెలిపారు. భీమవరం ఆదివారం ఉదయం పది గంటలకు అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు సంఘం ఆధ్వర్యంలో 41 రోజు సమ్మె కొనసాగింది ముందుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అంగన్వాడీలకు మద్దతు తెలుపుతూ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్ పట్టాభి రామయ్య రాష్ట్ర కౌన్సిలర్ జి వి వి రామంజిరావు జిల్లా కార్యదర్శిలు సిహెచ్ కుమార్ బాబ్జి బి ఏసుబాబు సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్వి గోపాలన్ జిల్లా కమిటీ సభ్యులు బి వాసుదేవరావు కొబ్బరి నీళ్లు ఇచ్చి దీక్ష ను విరంప చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జేఎన్వి గోపాలం మాట్లాడుతూ అంగన్వాడీల సట్టబద్ధమైన సమస్యలు పరిష్కరించకుండా బెదిరింపులకు అనిసివేతలకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడుతూ అంగన్వాడి పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందన్నారు అంగన్వాడీల ఆకలి మరణాలతో ఆటలాడితే ఆ ప్రభుత్వాన్ని దింపే సత్తా అంగన్వాడీలకు ఉందన్నారు ఇప్పటికైనా అంగన్వాడీల చట్టబద్ధమైన సమస్యలు పరిష్కరించే సమ్మెను విరవింప చేయాలన్నారు లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రామలక్ష్మి మాధవి జీ దమయంతి మల్లేశ్వరి సిఐటియు మండల కార్యదర్శి ఇంజె టి శ్రీనివాస్ పాల్గొన్నారు అంగన్వాడీలు సహాయనిధి కూడా సేకరించడం జరిగింది.

## సోషలిస్టు విప్లవ నేత విఐ లెనిన్‌కు జేజేలు



**వీరవాసరం, జనవరి 21(శ్రీచక్ర) :**

జారిస్టు రష్యాను సోవియట్ సోషలిస్ట్ రిపబ్లిక్ గా మార్చిన ప్రపంచ విప్లవ నేత విఐ లెనిన్ శత వర్ధంతి సందర్భంగా వీరవాసరంలో అంగన్వాడీలు తమ సమ్మె శిబిరంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. సమాజంలో ప్రజలందరూ సమానంగా ఉండాలని, అన్ని రకాల సదుపాయాలు అందరికీ అందుబాటులో ఉండే విధానం అమలులోకి తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి అని సిఐటియు జిల్లా నాయకులు ఎం ఆంజనేయులు అన్నారు. వి ఐ లెనిన్ శత వర్ధంతి సభలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నాయని అందులో భాగంగా మనదేశంలో కూడా వివిధ ప్రాంతాలలో సభలు జరుగుతున్నాయని అన్నారు. సోషలిస్టు వ్యవస్థ లక్ష్యాలు లక్షణాలను నేటి ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి నాగరత్నం, శాంతి కుమారి, నాగ పార్వతి, మంగ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## చిన అమిరంలోని విశ్వశాంతి వృద్ధాశ్రమానికి అంబులెన్స్ బహుకరణ




**భీమవరం, జనవరి 21(శ్రీచక్ర) :**

భీమవరం మండల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థకు రిటైర్డ్ ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజనీర్ భూపతి రాజు సత్యనారాయణ రాజు కుటుంబ సభ్యుల సహకారంతో అంబులెన్స్ వాహనాన్ని చిన అమిరం లోని విశ్వశాంతి వృద్ధాశ్రమ ఆవరణలో ఆదివారం సంస్థకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆనంద ఫౌండేషన్ ఉద్దరాజు కాశీ విశ్వనాథరాజు, మానవతా రాష్ట్ర విస్తరణ కమిటీ కన్వీనర్ సాగిరాజు జానకిరామరాజు, భీమవరం మానవతా సంస్థ అధ్యక్షులు బుద్ధరాజు వెంకటపతి రాజు, కార్యదర్శి కార్మూరి నరసింహమూర్తి(బాబు), చేకూరి ఝాన్సీలు భూపతి రాజు సత్యనారాయణ రాజు ను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థల్లో భాగంగా, పేద రోగుల అత్యవసర వైద్య సేవల అవసరార్థం వారికి అందుబాటులో ఉండేందుకు ఈ అంబులెన్స్ వాహనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దాత భూపతి రాజు సత్యనారాయణ రాజు వారి కుటుంబ సభ్యుల ఔదార్యాన్ని చాటుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో కంతేటి వెంకట్ రాజు, వంకాయల రామారావు, కాకర్ల వినాయక్ ,చెరుకువాడ రంగసాయి సన్నిధి నాగభూషణం ,దాయన చంద్ర జి, అల్లు శ్రీనివాస్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో ప్రతీ షాపుకూ జెండా కట్టేందుకు సంకల్పం

- యూనిట్ గౌరవ అధ్యక్షులు కంచుమర్తి






**రామచంద్రపంరం, జనవరి 21(శ్రీచక్ర) :**

అయోధ్యలో శ్రీ రామచంద్రమూర్తి విగ్రహ ప్రాణ ప్రతిష్ట వేళ మనదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు శ్రీరామచంద్రునిపై తమకున్న భక్తి విశ్వాసాలను చాటుకుంటున్న సందర్భంగా రామచంద్రపురం పట్టణంలో మేముసైతం అంటూ స్థానిక రాజగోపాల్ సెంటర్ నందు ది రామచంద్రపురం మొబైల్ షాప్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ తరపున ప్రతి షాపుకు ఒక జెండా కట్టే సంకల్పం చేసారు. ఈమేరకు ఆదివారం మేముసైతం శ్రీ రాముని సేవలో అంటూ తమ భక్తిని చాటుకునేందుకు రామచంద్రపురంలో మొబైల్ షాపు ఓనర్స్ అండ్ వర్క ర్స్ యూనియన్ తరపున యూనిట్ గౌరవ అధ్యక్షులు కంచుమర్తి బాబూరావు పలువురు సభ్యులు తో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా బాబూరావు మాట్లాడుతూ అయోధ్యలో శ్రీ రామచంద్రుని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామచంద్రుని ఆశీస్సులు ప్రతి కుటుంబానికి ఉండాలని ఇందులో బాగంగా ప్రతీ ఇంటికి ఒక జెండా కట్టాలని సంకల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు కంచుమర్తి బాబురావుతో పాటు అధ్యక్షులు గంగరాజు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు భార్గవరెడ్డి, సెక్రటరీ రాజా, ట్రెజరర్ నాగేశ్వరరావు, ఎస్వీఆర్ రెడ్డి, రాంబాబు, సురేషు ఇంకా మిగిలిన సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేసారు.

## ముద్రగడను కలిసేందుకు తరలివస్తున్న అభిమానులు



**కిర్లంపూడి, జనవరి 21(శ్రీచక్ర) :**

మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం రాజకీయ రంగ ప్రదేశంతో ముద్రగడ అభిమానులు ఆయనను కలిసేందుకు కిర్లంపూడి లోని ముద్రగడ నివాసానికి భారీగా తరలివస్తున్నారు. జిల్లా నలుమూలల నుండి కాపు సంఘాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలకు సంబంధించిన నాయకులు అన్ని వర్గాల ప్రజలు ముద్రగడ అభిమానులతో ముద్రగడ నివాసం సందడిగా మారింది. ఆదివారం కిర్లంపూడి లోని ఎల్లపు వారి వీధి, రమణయ్యపేట, చిక్కాల వారి వీధి, కుమ్మరి వీధి, ఊట్ల గుడిసె వీధి, గ్రామ పెద్దలు నాయకులు గ్రామ ప్రజలు ముద్రగడను కలుసుకొని తమ అభిమానాన్ని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గొల్లపాలెంలో గ్రామ ఖంఠం భూమిలో ఇచ్చిన ఆ 11 పట్టాలు రద్దుచేయండి



- అర్హులైతే జగనన్న లేఔట్లో పట్టాలివ్వండి
- ఆ స్థలాన్ని ప్రభుత్వ కట్టడాలకే వినియోగించాలి
- పంచాయతీ తీర్మానం లేకుండా పట్టాలు పంపిణీ

**కాజులూరు, జనవరి 21(శ్రీచక్ర) :**

గొల్లపాలెంలో గ్రామ పంచాయతీకి చెందిన గ్రామ ఖంఠంభూమి తీర్మానం లేకుండా లోపాయికారంగా పంపిణీ చేయడంపై పలువురు పంచాయతీ మెంబర్లుతోపాటు గ్రామస్తులు సైతం ఆందోళనలు చేపట్టారు. ఈమేరకు ఆదివారం కాజులూరు మండలం గొల్లపాలెంలో ఈవిషయంపై స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నేతలు సైతం ఆందోళనకారులకు మద్దత్తు పలికారు. వివరాల్లోకి వెళితే గ్రామంలో శివాలయం పక్కనే వున్న సర్వే నెంబర్113/2లో గతంలో బహిర్భూమి ఉండేది(పాయికాణ)దీన్ని గతంలో ప్రభుత్వ కట్టడాలకు తప్ప వేరే అవసరాలకు ఉపయోగించకూడనే ఆలోచనతో గ్రామస్తులు ,పంచాయతీ అదికారులు సైతం ఒకనిర్ణయానికి రావడంతో ఆభూమి జోలికి పోకుండా ఉంచారు. దీంతో మొన్నటి వరకూ కాశీగా ఉన్న ఆభూమిని గ్రామంలో 11మందికి పట్టాలు తయారు చేసి ఇవ్వడంతో విషయం తెలిసిన పలువురు గ్రామ ప్రజలు ఆదివారం ఆనివేశస్దలంలో ఆందోళనలు చేపట్టారు ఈసందర్భంగా పలువురుమాట్లాడుతూ అక్రమంగా పట్టాలు తయారు చేయించి అమ్ముకున్న పట్టాలు రద్దు చేయాలని, అలాగే గ్రామంలో అందరికీ ఒకేచోట పట్టాలివ్వాలని డిమాండ్ చేసి నినాదాలు చేశారు. కోట్లరూపాయలు విలుచేసే ఆభూమి అన్యాక్రాంతం ఐతే సహించేది లేదని ఈసందర్భంగా హెచ్చరించారు. ఆభూమి విషయంలో ఇక్కడ జరిగిన అవకతవకలపై పిర్యాదు వెళ్ళడంతో గతంలో పట్టాలు ఇవ్వకుండా మంత్రి వేణు స్వయంగా రద్దుచేయించారని ,వాటిని మళ్ళీ పంపిణీ చేయడంపై ఆందోళనకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆభూమి విషయంలో పట్టాదారులనుండి లక్షలాది రూపాయలు చేతులు మారాయని ఈసందర్భంగా ఆందోళన కారులు ఆరోపించారు. గ్రామంలో సుమారుగా 350మంది లబ్ధిదారులకు గాను183 మందికి ఇప్పటికే శలపాక జగనన్న లేఔటు నందు పట్టాలు ఇచ్చారని ఎవరికైనా ఇవ్వాలంటే అందరికీ ఒకే చోట ఇవ్వాలని అన్నారు. గ్రామ ఖంఠం భూమి ప్రభుత్వ కట్టడాలకు ఉపయోగించాలని డిమాండ్ చేసారు. ఈవిషయంలో పట్టాలు రద్దుచేయాలని పలు డిమాండ్లతో కూడిన ఒక వినతిపత్రం సంబంధించిన అదికారులకు అందజేయనన్నట్లు ఆందోళనకారు ఈసందర్భంగా తెలిపారు. పంచాయతీ కార్యవర్గనికి చెందిన అంగర శ్రీనివాస్ గౌడ్ ,రేఖపల్లి వెంకటేశ్వరరావు లతోపాటు గొల్లపాలెం మాజీ సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ భర్త వడ్డి వెంకటరమణ(కొండబాబు) ఎంపిటిసి భర్త వెంకటేశ్వరరావు లుతోపాటు వివిధ పార్టీల కు చెందిన నేతలు ,పలువురు గ్రామ స్తులు మహిళలు ఆందోళనలో పాల్గొన్నారు.

# దళిత ద్రోహి జగన్‌ను చిత్తు చిత్తుగా ఓడించాలి !

- జగన్ రెడ్డికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును ఉచ్ఛరించే నైతిక అర్హత లేదు...!
- అంబేద్కర్‌ను ఆకాశంలో పెట్టి
- దళితులను పాతాళానికి తొక్కడం జగన్ రెడ్డి నైజం...
- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్...!

**గూడూరు, 21 జనవరి (శ్రీచక్ర) :**



దళిత ద్రోహి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రజలకు మంచి పాలన ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి దుర్మార్గుడిలా ప్రవర్తిస్తున్నారనిమాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వైకాపా ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.నిత్యం బటన్ నొక్కుతానని సీఎం చెబుతుంటారని, దానివల్ల ప్రజలకు ఇచ్చేది పిసరంత.ఆయనకు మాత్రం లాభం కొండంత అని విమర్శించారు.గూడూరు పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ జాతీయఅధ్యక్షుడు చంద్రబాబునాయుడు సభలకు ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందనను చూసి సీఎం జగన్రెడ్డితో సహా వైసీపీ నాయకులకు ఓటమి భయం పెట్టుకుందని ఆయన అన్నారు. దళితులకు అన్ని విధాల న్యాయం చేసిన పార్టీ ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దళితుల సంక్షేమ కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదాని అన్నారు.రానున్న ఎన్నికల్లో వైసీపీకి అన్ని వర్గాల ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల ముందు ప్రలోభాలకు గురి చేసేందుకే అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటు చేశారని ఆరోపించారు.జగన్ రెడ్డికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును ఉచ్ఛరించే నైతిక అర్హత లేదన్నారు. జగన్ రెడ్డి దళితులకు చేసిన ఆకృత్యాలకు పాప పరిష్కారం ఈ జన్మలో కడుక్కున్నా పోవన్నారు. అంబేద్కర్‌ను ఆకాశంలో పెట్టి దళితులను పాతాళానికి తొక్కడం జగన్ రెడ్డి నైజమన్నారు. దళిత దీనజనోద్ధారకుడిలా తన ఎస్సీ, ఎస్టీ అంటూ ఊదరగొట్టే జగన్ రెడ్డి పాలనలో వారానికి నలుగురు దళితులు హత్యలకు, ఆరుగురు హత్యాయత్నాలకు, రోజుకు ఇద్దరు దళితులు దాడులకు, వారానికి ముగ్గురు దళిత మహిళలు లైంగిక దాడులకు గురవుతున్నారని మండిపడ్డారు. దళితులకు రాజ్యాంగ బద్ధంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్ రెడ్డి ఏ ముఖం పెట్టుకుని విగ్రహావిష్కరణ చేస్తారని ఎద్దేవా చేశారు. కోడికత్తి డ్రామాలో దళిత బిడ్డ శ్రీనివాస్‌ను, ఏళ్ల తరబడి జైలు పాలు చేశారన్నారు.జగన్ రెడ్డి పాపాలను క్షమించేందుకు దళితులు సిద్ధంగా లేరని, రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించేందుకు ఎదురు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ హెచ్చరించారు.గత ఐదుసంవత్సరాలుగా బెయిల్ రాకుండా జైలులోనేమగ్గిపోతున్న దళిత యువకుడు కోడి కత్తి శ్రీనుకిన్యాయం జరగాలని, వెంటనే అతన్ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించి అరాచ పాలనకు చెమర గీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జే.వి.వి.ఆధ్వర్యంలో దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ



**గూడూరు రూరల్, 21 జనవరి (శ్రీచక్ర) :**

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నీలేష్ పుట్టిన రోజు సందర్భంగా చెంచునారాయణ దాతృత్వంలో దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ చేయడమైనది. జే.వి.వి. అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చెంచునారాయణ తన కుమారుని జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులతో కాకుండా దివ్యాంగులను ఆదుకోవాలనే ఆలోచనతో నేటి ప్రోగ్రాం కి దాతగా వ్యవహరించినందుకు వారిని అభినందిస్తున్నానని తెలిపారు. జే.వి.వి. ఆధ్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం దివ్యాంగులకు కూరగాయలు మరియు గుడ్లు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని వారికి కొద్దిగానైనా ఆసరాగా నిలుస్తున్నందుకు సొంతోషిస్తున్నామని తెలిపారు..ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచునారాయణ, గుర్రం విజయ్ బాబు, రామమోహన్, పురుషోత్తమ రావు, సుబ్రహ్మణ్యం, మురళీసింగ్, మధు, సుబ్బారావు, రాజేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో శ్రీవారి ప్రథమ సేవకుడు

- బాల రామయ్య ఆలయాన్ని సందర్శించిన టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

**తిరుపతి, 21 జనవరి (శ్రీచక్ర) :**



ఎర్రటి దుస్తులు ధరించి నుదుటిన శ్రీరామ నామం , నామాలతో సాంప్రదాయ బద్దంగా అయోధ్య ఆలయానికి వెళ్ళిన శ్రీ కరుణాకరరెడ్డి. జనవరి 22న (రేపు) బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొననున్న శ్రీ కరుణాకరరెడ్డి. అయోధ్యలో జనవరి 22వ తేదీ జరగనున్న రామమందిర ప్రారంభోత్సవం లో పాల్గొనడానికి టీటీడీ చైర్మన్ శ్రీ భూమన కరుణాకరరెడ్డి ఆదివారం అయోధ్యకు చేరుకున్నారు. ఎర్రటి దుస్తులు ధరించి నుదుటిన శ్రీరామ నామం, నామాలతో సాంప్రదాయ బద్దంగా అయోధ్య శ్రీ రామమందిరం వద్దకు చేరుకున్న శ్రీ కరుణాకరరెడ్డి రామమందిర ట్రస్టు ప్రతినిధి సాధ్వి రితంబరి సాదర స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కరుణాకరరెడ్డి రామాలయాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామమందిర ప్రారంభ సంబరం లో పాల్గొనడానికి వచ్చే భక్తులకు పంపిణీ చేయడానికి తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రత్యేకంగా తయారు చేసిన లక్ష లడ్డూలను చైర్మన్ శ్రీ కరుణాకరరెడ్డి రామ మందిర ట్రస్టు ప్రతినిధులకు అందజేశారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుండి అయోధ్యకు చేరుకున్న కళాకారులు, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులతో చైర్మన్ కరుణాకరరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ కరుణాకరరెడ్డి మీడియాతో మాట్లాడారు. కలియుగంలో తిరుమలలో స్వయం భువుగా వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారే త్రేతాయుగంలో శ్రీ రామచంద్ర మూర్తి అని చెప్పారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రథమ సేవకుడిగా ఉన్న తనకు రామమందిర ప్రారంభ మహోత్సవంలో పాల్గొనే అదృష్టం దక్కడం పూర్వజన్మ సుకృతమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అయోధ్యలో రామాలయ నిర్మాణానికి సహకరించిన వారికి, ఆలయ ప్రారంభ మహోత్సవంలో పాల్గొంటున్న భక్తులందరికీ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉండాలని చైర్మన్ ప్రార్థించారు. రామాలయం భక్తజనంతో విరాజిల్లాలని శ్రీ కరుణాకరరెడ్డి ఆకాంక్షించారు.

## చంద్రగిరిలో టీడీపీకి బిగ్ షాక్...!



- చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ మైనారిటీ విభాగం అధ్యక్షుడు ఆర్ ఎస్ మస్తాన్ వైసీపీలో చేరిక
- వైసీపీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి
- చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయానికి కష్టపడి పనిచేస్తానన్న ఆర్ ఎస్ మస్తాన్

**తిరుపతి రూరల్, 21 జనవరి (శ్రీచక్ర) :**

తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం (1983) నుంచి పార్టీ కార్యకర్తగా పని చేస్తూ ప్రస్తుతం చంద్రగిరి నియోజక వర్గ టీడీపీ మైనారిటీ విభాగం అధ్యక్షుడుగా వున్న ఆర్ ఎస్ మస్తాన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆది నుంచి తెలుగు దేశం పార్టీకి వీరాభిమానిగా ఉంటూ ఆ పార్టీకి సేవలు అందించిన ఆర్ ఎస్ మస్తాన్ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించే సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి కులం, మతం, పార్టీ, ప్రాంతం అన్న తేడాలేకుండా అభివృద్ధి పనులు చేయడం పట్ల ఆకర్షితులై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వివరించిన మస్తాన్ వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. కరుడు కట్టిన టీడీపీ అభిమాని ఆర్ ఎస్ మస్తాన్ వైసీపీలోకి రావడం పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు చేగు ప్రశాంత్ గుప్తా, చంద్రగిరి మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చేగు గోవర్ధన్ గుప్తా, సర్పంచ్ భర్త రామ్మూర్తి, చంద్రగిరి మండలం వైసీపీ నేతలు మస్తాన్, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రవీణ్ లు అభినందించారు.

## దొంగ ఓట్లు నమోదుకు చంద్రగిరి కేరాఫ్ అడ్రస్

- దొంగ ఓట్లుతోనే ఎమ్మెల్యేగా చెలామణి అవుతున్న చెవిరెడ్డి
- మళ్లీ అదే పంథాను కొనసాగిస్తున్న ఎమ్మెల్యే
- సెంట్రల్, స్టేట్, సైబర్ క్రైమ్ లకు ఫిర్యాదు చేశాం
- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని





**తిరుపతి రూరల్, 21 జనవరి (శ్రీచక్ర) :**

చంద్రగిరి నియోజకవర్గాన్ని దొంగ ఓట్లు నమోదుకు కేరాఫ్ అడ్రస్ గా మార్చారని ఎమ్మెల్యే చెవిరెడ్డి పై చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ధ్వజమెత్తారు. ఆదివారం దొంగ ఓట్లు నమోదుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని పాకాల, చంద్రగిరి పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కానీ.. రాష్ట్రంలో కానీ దొంగ ఓట్లు నమోదులో చంద్రగిరి నియోజకవర్గం ముందుందని పేర్కొన్నారు. మొన్న పార్లమెంటు ఎన్నికల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏ విధంగా దొంగ ఓట్లు నమోదు చేయించారో అధికారుల సస్పెండ్ తో రుజువైందని తెలిపారు. 2019 ఎన్నికల్లో దొంగ ఓట్లుతో ఎమ్మెల్యే అయిన చెవిరెడ్డి మళ్లీ అదేవిధంగా 6 మండలాల ఎమ్మార్వోలు, ఆర్డీవో లాగిన్‌లు, ఏఈఆర్వో, వీఆర్వో లాగిన్‌లతో ప్రైవేట్ వ్యక్తులను పెట్టి దొంగ ఓట్లు నమోదు చేయించారని ఆరోపించారు. దొంగ ఓట్లు వాటిపై సాక్ష్యాధారాలతో ఫిర్యాదు చేశామని చెప్పారు. వాటిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సెంట్రల్, స్టేట్ ఎలక్షన్ కమిషన్, కలెక్టర్, సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేశామని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామని పిలుపునిచ్చిన ఆయన ఇలాంటి ఎమ్మెల్యే ఉంటే పరిస్థితి మరింత దారుణంగా దిగజారుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భీమవరంలో ఘనంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి పట్టాభిషేకం

- స్వామివారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



**భీమవరం, జనవరి 21(శ్రీచక్ర) :**

అయోధ్యలో సోమవారం రాముడి విగ్రహ ప్రతిష్ట జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం రాత్రి పట్టణంలోని త్యాగరాజ భవనంలో ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సామ్రాజ్య పట్టాభి షేక మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జై శ్రీరామ్ జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ భక్తులు శ్రీరామ జపాన్ని స్మరించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి పుణ్య కార్యక్రమంలో తనని కూడా భాగస్వామిని చేసినందుకు ఆర్యవైశ్యులందరికీ కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. నేడు భారతదేశమంతటా జైశ్రీరామ్ నామం మారు మ్రోగుతుందని, ప్రతి ఒక్కరి మనసులో కూడా అయోధ్య రాముడి ఆరాధన నెలకొందని అన్నారు. అన్ని యుగాలలో కూడా రాముడు ఆదర్శంగా నిలిచారని, ఏకపత్నివృతుడిగా, భార్యను ఏ విధంగా గౌరవించాలి అనే ధర్మాన్ని తెలిపిన దేవుడిగా, సమాజంలో సనాతన ధర్మాన్ని కాపాడాలని అనేక కష్టాలను భరించి రామరాజ్య పాలనను చేసిన శ్రీరాముడి చరిత్రను ప్రతి భక్తుడు కూడా తమ మనసులోనే పదిల పరుచుకున్నారని అన్నారు. శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోరమే సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే ఈ మంత్రాన్ని ఒకసారి జపిస్తే 1000 సార్లు మహావిష్ణువును జపించినట్లుగా పురాతన ధర్మ శాస్త్రం తెలియజేస్తుందని అన్నారు. ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో స్వామివారి పట్టాభిషేక మహోత్సవం ఎంతో ఘనంగా జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మావుళ్ళమ్మ కమిటీ ఆలయ చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు, సభాపతి, బొండా వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీని తలపిస్తున్న కోళ్ల మిట్ట ఎస్సీ కాలనీ



- పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు

**సూళ్లూరుపేట ప్రతినిధి, 21 జనవరి (శ్రీచక్ర) :**

సూళ్లూరుపేట మండలంలోని కోళ్ల మిట్ట ఎస్సీ కాలనీ వెళ్లే రోడ్డు నందు డ్రైనేజ్ కాలువ పొంగి రోడ్డు మొత్తం ఏరులైపాడుతున్న దృశ్యం. వాహన దారులు కాలినడకతో వెళ్లే ప్రజలు విద్యార్థులు ఎటు వెళ్ళాలో తోచని పరిస్థితుల్లో చిక్కుకున్న గ్రామస్తులు. ఈ రోడ్డు వెంబడి ఈ డ్రైనేజీ వల్ల ఈగలు దోమలు వల్ల ఆ రోడ్డు ఇరువైపులా ఉన్న కుటుంబాలకు వైరస్ జ్వరాలు వ్యాపించే దుస్థితి ఉంది అని అక్కడ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనుక మున్సిపాలిటీ అధికారులు తక్షణమే స్పందించి ఈ పూడికని తీసి యధావిధిగా డ్రైనేజీ కాలువ వెంబడి డ్రైనేజీ నీళ్లు కాలువలో వెళ్లే విధంగా కాలువని శుభ్రం చేసి ఈ వైరస్ విష జ్వరాల నుంచి కాపాడాలని సూళ్లూరుపేట పురపాలక కోళ్ల మిట్ట ప్రజలు ముఖంగా తెలియపరిచారు.

# కథం తొక్కిన తెలుగు తమ్ముళ్లు





- దద్దరిల్లిన దామల చెరువు
- ఎటుచూసినా పసుపు సైన్యం
- హెూరెత్తిన "జై నాని.. జైజై నాని" నినాదాలు
- సైకిల్ ఎక్కిన మాజీ సర్పంచ్, వైసీపీ ముఖ్య నేతలు

**పాకాల, 21 జనవరి (శ్రీచక్ర) :**

పోరాటామే ఊపిరిగా... అభివృద్ధి లక్ష్యంగా.. ఆశయ సాధన కోసం విశ్రమించక, విశ్రాంతినివ్వక అధికార పార్టీ గుండెల్లో నిద్రపోతున్న చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని కోలుకున్నారు. దొంగ, బోగస్ ఓట్లుకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన చంద్రగిరి నియోజకవర్గాన్ని గాడిలో పెట్టేందుకు గత 13 రోజుల క్రితం ప్రాణ త్యాగానికి సైతం వెనుకాడక దీక్ష చేపట్టి గాయపడ్డారు పులివర్తి నాని... ఆయన ఆరోగ్యం మెరుగుపడడంతో పాకాల మండలం, దామల చెరువులో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలికేందుకు తెలుగు తమ్ముళ్లు కథం తొక్కారు. జనసేన నాయకులు కార్యకర్తలు కదలి వచ్చారు. 500 మందికి పైగా బైక్ ర్యాలీ చేపట్టడంతో దామలచెరువు దద్దరిల్లింది. ఎటుచూసినా పసుపు మయమైంది. జై నాని... జైజై నాని నినాదాలతో ఆ ప్రాంతం హెూరెత్తింది. పాకాల మండలం మొగరాల పంచాయతీ కృష్ణాపురం కి చెందిన మాజీ సర్పంచ్ ఆర్.ఆనంద చౌదరి, మొగరాల పెద్ద హరిజనవాడకు చెందిన వైసీపీ నేత చిట్టి బాబు వారి అనుచరులతో పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వైసీపీ పాలనలో పల్లెలు, పంచాయితీలు, మేజర్ పంచాయతీలు, పట్టణాలు అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయని పార్టీలో చేరిన నేతలు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏ ఒక్క ప్రాంతం అభివృద్ధి చెందలేదన్నారు. అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, దోపిడీలు తప్ప ఈ ప్రభుత్వం ఒరగబెట్టింది ఏమి లేదన్నారు. ఓటమి చెందినా నాలుగున్నర ఏళ్లుగా పులివర్తి నాని చేస్తున్న పోరాట స్ఫూర్తికి ధన్యవాదాలు తెలిపారు. ఆయనతోనే చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ప్రాణం ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ వీడబోమని తెగేసి చెప్పారు.



# చాలా ఏళ్లుగా అతని ప్రేమలో ఉన్నా: తాప్సీ

**తెలుగు సినీ ప్రేక్షకుల ఆదరాభిమానాలను చూరగొన్న హీరోయిన్లలో తాప్సీ ఒకరు. టాలీవుడ్ లో 'ఝుమ్మంది నాదం' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన తాప్సీ... తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో పలు చిత్రాల్లో నటించిన తాప్సీ... బాలీవుడ్ లో సైతం పలు చిత్రాల్లో వైవిధ్యభరితమైన పాత్రల్లో నటించి టాలెంటెడ్ ఆర్టిస్ట్ గా గుర్తింపు పొందింది. మరోవైపు తాప్సీ డెన్మార్క్ బ్యాడ్మింటన్ ప్లేయర్ మాథిస్ బోతో ప్రేమలో ఉందంటూ ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. అయితే ఈ అంశం గురించి ఆమె ఎప్పుడూ మాట్లాడలేదు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె తన ప్రేమ గురించి పలు విషయాలను వెల్లడించింది. మాథిస్ బోతో తాను దాదాపు పదేళ్ల నుంచి ప్రేమలో ఉన్నానని తాప్సీ తెలిపింది. సౌత్ ఇండస్ట్రీ నుంచి బాలీవుడ్ లోకి అడుగుపెట్టే సమయంలో అతనితో పరిచయం ఏర్పడిందని... ఇన్నేళ్లుగా తమ బంధం బలపడుతూ వచ్చిందని చెప్పింది. అతనికి బ్రేకప్ చెప్పి మరో బంధంలోకి అడుగు పెట్టాలనే ఆలోచన కూడా తనకు ఎప్పుడూ రాలేదని తెలిపింది. ప్రేమ, పెళ్లి గురించి తనకు కొన్ని అభిప్రాయాలు ఉన్నాయని... అందుకే తమ ప్రేమ గురించి ఇప్పటి వరకు తాను ఎక్కడా మాట్లాడలేదని చెప్పింది. మాథిస్ వల్ల తాను ఎంతో సంతోషంగా ఉన్నానని తెలిపింది.**

# నియోజకవర్గంలో వరుస వలసలతో పుంజుకొంటున్న టీడీపీ

- పీలేరు, కేవీ పల్లి మండలాల నుండి వైసీపీ లోంచి భారీగా టీడీపీలోకి.!
- కండువాలు కప్పి ఆహ్వానించిన టీడీపీ జాతీయనేతనల్లారి.!



**పీలేరు, 21 జనవరి (శ్రీచక్ర) :**

అన్నమ్మయ్య జిల్లా: పీలేరు నియోజకవర్గంలోని పీలేరు, కేవీ మండలాల నుండి వైసిపి నుండి భారీగా టీడీపీలోకి చేరాయి. పీలేరు మండలం తలుపుల గ్రామం నుండి మురళీమోహన్ రెడ్డి, వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో 150 కుటుంబాలు, కేవీ పల్లిమండలం నుండి మాజీ జడ్పీటీసీ హరినాధ రెడ్డి, అమరనాధ రెడ్డిలతో పాటు పలువురు ప్రముఖ నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనకు పీలేరు కేవీ పల్లి మండలాల్లో ప్రజలు అభిమానులు పులహారాలు, మంగళ హారతులతో,బాజా భజంత్రీలతో ఘనస్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించి గ్రామాల్లో తమ సమస్యలకు పరిష్కార మార్గం చూపుతాననిఅన్నారు. వచ్చే ఎన్నికల్లో కష్టపడి పనిచేయండి అందుబాటులో ఉంటాను అందరికి గౌరవం, మర్యాద, గుర్తింపుఉంటుందని అన్నారు. రాష్ట్రంలో వైకాపా నాయకులు కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే మంటల్లో చలి కాంచు కొంటున్నారని,రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారని, ఆర్భాటాలు, హంగులు తప్ప చేసేదేమీ లేదన్నారు. రాష్ట్రం అప్పుల నుండి బైట పడాలంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత, అపర చాణిక్యుడు చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. పీలేరు నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా,తన పదునైన రాజకీయ వ్యూహంతో బలమైన అస్త్రాన్ని ఉపయోగిస్తూ అందరితో మమేకమై ముందుకు దూసుకు పోతున్నారు. అంతే కాకుండా తనదైన శైలిలో కార్యకర్తలతో కలిసి అభిమానుల్ని ఆకట్టుకొంటున్నారు. పీలేరు నియోజకవర్గంలోని ఎదురులేని నాయకుడిగా చరిత్ర సృష్టించ బోతున్నారు. ఓడిపోవడం ఓటమి కారణం కాదని గెలుపుకు తొలి మెట్టు అంటూ నిరూపించ బోతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ,రాజంపేట పార్లమెంట్ పరిధి పీలేరులో ఈ నెల27న చంద్రబాబు చేపట్టే రా.. కదలిరా.. కార్యక్రమంతో నియోజకవర్గంలో వరుస వలసలతో టీడీపీ పుంజుకొంటుంది. అ క్రమంలోనే టీడీపీ జనసేన పొత్తుతో రాష్ట్రంలో ప్రభంజనం సృషించి, విజయం సాధించ బోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,టీడీపీ సానుభూతి పరులు పాల్గొన్నారు.

# రష్మిక మందన్న డీప్ ఫేక్ వీడియోను తయారు చేసిన వ్యక్తి అరెస్ట్



సినీ నటి రష్మిక డీప్ ఫేక్ వీడియో దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ వీడియో సోషల్ మీడియాను ఒక ఊపు ఊపింది. ఈ డీప్ ఫేక్ వీడియోను తయారు చేసిన వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. వాస్తవానికి ఒరిజినల్ వీడియో బ్రిటీష్ ఇండియన్ ఇన్ఫ్లుయెన్సర్ జరా పటేల్‌కు చెందినది. ఈ వీడియోను డీప్ ఫేక్ టెక్నాలజీని ఉపయోగించి రష్మిక వీడియోగా మార్ఫింగ్ చేశారు. రష్మిక డీప్ ఫేక్ వీడియో వైరల్ కావడంతో ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్లు 465, 469, ఐటీ సెక్షన్లు 66సీ, 66ఈ ల కింద అభియోగాలు మోపారు. మరోవైపు కాజోల్, కత్రినా కైఫ్, అలియా భట్, సచిన్ టెండూల్కర్ డీప్ ఫేక్ వీడియోలు కూడా వైరల్ అయ్యాయి. తాజాగా సోనూసూద్ వీడియో ఈరోజు నెట్టింట ప్రత్యక్షమయింది. డీప్ ఫేక్ వీడియోల పట్ల దేశ వ్యాప్తంగా పలువురు ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వీడియోలు తయారు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఐటీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ స్పందిస్తూ... ఐటీ చట్టంలో కఠిన మార్పులు తీసుకొస్తామని చెప్పారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**